WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 02 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 32
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో పోటీ

**భారత్‌లోనూ 500 కోట్లతో ఎక్సలెన్స్ సెంటర్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(సాక్ష్యం): ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది

– మిగతా 2లో



## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

**ఎన్‌కౌంటర్‌లో 8మంది మావోల హతం**

రాయపూర్,ఫిబ్రవరి 1(సాక్ష్యం): ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా గంగలూర్ అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో పశ్చిమ బస్తర్ డివిజన్ మావోయిస్టులు నక్కినట్లు నిఘా వర్గాల నుంచి

– మిగతా 2లో



# మిడిల్ క్లాస్ బడ్జెట్

**వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన**

- బడ్జెట్‌లో వ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట
- విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు
- ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చాం
- మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(సాక్ష్యం): వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బ్జడెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్‌లో వ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా భారీగా కేటాయింపులు చేశామన్నారు. ఇందులో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు.అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు. వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

– మిగతా 3లో

## రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన




### వేతన జీవులకు ఊరట కలిగిస్తూ.. 12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ

- చిన్నతరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రైతుల కోసం మరో కొత్త పథకం రూపకల్పన
- కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్
- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ
- సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు
- 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత
- వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్
- దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్
- గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతరామన్
- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం
- రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(సాక్ష్యం): వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసానిస్తూ... కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2025-26ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.

– మిగతా 2లో

## వేతన జీవులకు భారీ ఊరట


- 12లక్షల వరకు పన్ను మినహాయింపు
- కొత్త ఆదాయచట్టంపై వచ్చే వారం బిల్లు
- బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(సాక్ష్యం): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నవిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే

– మిగతా 3లో

## వైద్య విద్యార్థులకు శుభవార్త

**ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు**
**రానున్న ఐదేళ్లలో 75వేల సీట్లకు బడ్జెట్‌లో గ్యారెంటీ**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(సాక్ష్యం): వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను

– మిగతా 2లో

## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

**140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్**

- పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
- వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
- బడ్జెట్‌పై ప్రధాని మోడీ విశ్లేషణ
- నిర్మలమ్మ బడ్జెట్‌కు ప్రధాని ప్రశంసలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(సాక్ష్యం): నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు.

– మిగతా 2లో

## ఇదో దివాళాకోరు బడ్జెట్

- బుల్లెట్ గాయానికి బ్యాండేజీ వేసినట్లుంది
- బడ్జెట్‌పై ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు
- ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలపై చర్చ ఏదీ?
- పదేల్లుగా పన్నుల రూపంలో రూ.54.18 లక్షల కోట్ల దోపిడీ
- బడ్జెట్ తీరుపై ఎక్స్ వేదికగా మండిపడ్డ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే
- బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు
- బీహార్ ఎన్నికల కోసం మాత్రమే తాయిలాలు
- ఎక్స్ వేదికగా జైరామ్ రమేశ్ విమర్శలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1(సాక్ష్యం): బుల్లెట్ గాయాలకు బ్యాండ్- ఎయిడ్ చికిత్స లాంటిదని బడ్జెట్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల గాంధీ వ్యాఖ్యానించారు. అంత ర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటివేళ దేశ ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ఒక నమూనా మార్పు అవసరం ఉంది. కానీ, ఈ విషయంలో కేందప్రభుత్వం వద్ద ఆలోచనలు కరవయ్యాయి.

– మిగతా 3లో

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

- మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం
- ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట
- పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సీఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి 1(సాక్ష్యం): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి

– మిగతా 3లో

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం

**కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రతిపాదనలపై సమీక్ష**

హైదరాబాద్,ఫిబ్రవరి 1(సాక్ష్యం): తెలంగాణ ముఖ్యమంత్రి కె. రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులతో కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బడ్జెట్ 2025-26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా

– మిగతా 2లో

**కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికి**

## బడ్జెటే సాక్ష్యం

**12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మక నిర్ణయం**

- 75 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి బడ్జెట్ చూడలేదు
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ధన్యవాదాలు
- కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్
- మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్
- పేదలు, మధ్యతరగతితో పాటు ఉద్యోగులకు మేలు
- వివిధ కేటాయింపులతో తెలంగాణకు కూడా వాటా
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వివరణ

హైదరాబాద్,ఫిబ్రవరి 1(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం రైతు, పేద, మధ్యతరగతి పక్షపాత మనటానికి వార్షిక బడ్జెట్ సాక్ష్యమని, దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని చెప్పారు. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరమన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమన్నారు. దీనితో తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవనుందని

– మిగతా 3లో

## బీజేపీతో సీఎం రేవంత్ చీకటి ఒప్పందం

- బడ్జెట్‌లో అన్యాయం జరిగినా నిలదీయలేరు
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెట్టిన జాతీయ పార్టీలు
- బడ్జెట్ కేటాయింపులపై ఘాటుగా స్పందించిన కేటీఆర్
- బడ్జెట్‌లో కొన్ని రాష్ట్రాలకే ప్రాధాన్యం
- దేశ సమ్మిళిత వృద్ధి ఏమాత్రం పట్టించుకోలేదు
- ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే వరాలు
- నిధులు తేవడంలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి 1(సాక్ష్యం): జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి

– మిగతా 3లో

# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?

కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుమతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాసిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

# మిడిల్ క్లాస్ బడ్జెట్




మొదటిపేజీ తరువాయి..

పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బ్జడెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. వేతన జీవులకు భారీ ఊరట కల్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటన చేశారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించనక్కర్లేదని వెల్లడించారు. దీనివల్ల అదనంగా కోటి మందికి పైగా ప్రజలకు పన్ను భారం నుంచి ఊరట లభించిందని తెలిపారు. ఆదాయ పన్ను శ్లాబుల సవరణలతో ప్రజల చేతుల్లో సరిపడా డబ్బులు ఉండేలా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో రూ.8 లక్షల ఆదాయం ఉన్నవారు ఇప్పటివరకు రూ.30వేలు పన్ను కట్టేవారు. ఇకపై ఏమీ కట్టనక్కర్లేదు. అలాగే మిగతా శ్లాబుల్లో ఉన్నవారికీ ఊరట కల్పించాం. రూ.12 లక్షల వరకు ఆదాయంపై రిబేట్ పెంపుతో కోటి మందికి పైగా ప్రజలు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని నిర్మలమ్మ వెల్లడించారు. 'ఆర్థికవ్యవస్థలోని ప్రతీ అంశాన్నీ స్పృశించేలా బడ్జెట్‌ను రూపొందించాం. ఖర్చు చేసే ప్రతీ రూపాయి విషయంలో అత్యంత వివేకంతో వ్యవహరించాం. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతులకు మద్దతు ఇస్తున్నాం. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం. ఈ బ్జడెట్‌లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. పెరుగుతున్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి పంపిణీకి ప్రాధాన్యమిచ్చాం. అవసరమైన మూలధన వ్యయం కల్పించాం' అని ఆర్థిక మంత్రి వివరించారు.

## రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన



మొదటిపేజీ తరువాయి..

అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్‌సభలో ఎనిమిదోసారి బడ్జెట్‌ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్‌కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్‌కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్‌లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్‌ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్‌ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్‌లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్‌ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్‌లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్‌కు వచ్చే ఐదేళ్ల సువర్ణవకాశం ఉంటుందన్నారు. మేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్‌ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటీల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్‌లో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్‌కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు, పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు, ఐటి, టెలికం రూ. 95,298 కోట్లు, విద్యుత్ రూ. 81,174 కోట్లు, వాణిజ్య, పరిశ్రమలు రూ. 65,553 కోట్లు, సామాజిక సంక్షేమం రూ. 60,052కోట్లు, వైజ్ఞానికి విభాగాలకు రూ. 55,679 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఆదాయపన్ను నుంచి 22 శాతం, కేంద్ర ఎక్సైజ్ నుంచి 5 శాతం, జిఎస్టి, ఇతర పన్నుల నుంచి 18 శాతం, కార్పొరేషన్ పన్ను ద్వారా 17 శాతం కస్టమ్స్ ద్వారా... 4 శాతం, అప్పులతో కాని క్యాపిటల్ రిసిప్ట్స్ ద్వారా 1 శాతం, పన్నేతర ఆదాయం 9 శాతం, అప్పులు, ఇతర మార్గాల ద్వారా 24 శాతం ఆదాయం సమకూరుతుందని వివరించారు. వడ్డీ చెల్లింపులకు 20 శాతం,కేంద్ర ప్రభుత్వ పథకాలకు 16 శాతం,కీలక సబ్సిడీలకు 6 శాతం,రక్షణ రంగానికి 8 శాతం, రాష్ట్రాలకు పన్నులు, డ్యూటీల ద్వారా చెల్లింపుల్లో 22 శాతం, ఫైనాన్స్ కమిషన్, ఇతర బదిలీల ద్వారా 8 శాతం, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు 8 శాతం, ఇతర ఖర్చులకు 8 శాతం, పెన్షన్లకు 4 శాతం ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. దాదాపు 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తును నిర్దేశించే ఈ కేంద్ర పద్దును ఆమె ప్రవేశపెట్టడం ఇది ఎనిమిదోసారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. అత్యధికసార్లు బడ్జెట్లను ప్రవేశపెట్టిన రికార్డు మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. ఆయన 10 పద్దులను పార్లమెంట్‌కు సమర్పించారు. ఆ తర్వాత పి.చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ వంటి వారున్నారు. నిర్మలా సీతారామన్ క్రమంగా వారి రికార్డులకు చేరువవుతున్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో వరుసగా అత్యధిక బ్జడెట్‌లను ప్రవేశపెట్టిన రికార్డును నిర్మలమ్మ కొనసాగిస్తున్నారు. ఎక్కువసార్లు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మహిళామంత్రి గానే కాకుండా.. అత్యధిక సమయం బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డు కూడా నిర్మలమ్మ ఖాతాలోనే ఉంది. 2020-21లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 162 నిమిషాల పాటు ప్రసంగించారామె. అయితే ఒంట్లో నలతగా ఉండడంతో మరో రెండు పేజీలు మిగిలిఉండగానే ప్రసంగాన్ని ముగించారు. దీంతో బడ్జెట్ చరిత్రలో ఇదే ఇప్పటివరకు సుదీర్ఘ ప్రసంగంగా కొనసాగుతోంది. అంతకంటే ముందు 2019-20 బడ్జెట్లో భాగంగా 137 నిమిషాల పాటు ఆమె చేసిన ప్రసంగం నిడివిపరంగా రెండో అతిపెద్దది. అంతకుముందు 2003-04బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన జశ్వంత్‌సింగ్ 135 నిమిషాల పాటు మాట్లాడారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో పెద్ద పద్దును 86 నిమిషాల్లో (1 గంట 26 నిమిషాలు) ప్రవేశపెట్టారు. ఆమె బడ్జెట్ ప్రసంగాల్లో అదే అతి చిన్నది. కాగా నేడు ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో 74 నిమిషాల పాటు ప్రసంగించారు. వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోదీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు.



## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

మొదటిపేజీ తరువాయి..

ఇలాంటి జనతా జనార్థన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్‌కు ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్టక్చర్ రంగంలో హోటళ్లను తీసుకురావడం వల్ల టూరిజం సెక్టార్‌కు మంచి ఊపందుకుంటుదని చెప్పారు. ఉపాధికి కూడా గణనీయంగా అవకాశాలుంటాయని మోడీ తెలిపారు.

## వైద్య విద్యార్థులకు శుభవార్త



మొదటిపేజీ తరువాయి..

రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధలో పోటీ

మొదటిపేజీ తరువాయి..

10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 'ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చి, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరం' అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్ట్స్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది. ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు. 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

## దండకారణ్యంలో మరోమారు కాల్పులు

మొదటిపేజీ తరువాయి..

సమాచారం రావడంతో.. డీఆర్‌జీ, సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, ఎస్‌టీఎఫ్ బలగాలు యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా దళాలను చూసిన మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చారు. ఉదయం 8.30 గంటలకు మొదలైన ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. అడవుల్లో మావోయిస్టుల కోసం గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సమావేశం

మొదటిపేజీ తరువాయి..

ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షిస్తున్నారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సమావేశంలో బడ్జెట్ 2025-26 రూపకల్పనపై ప్రాధాన్యత ఇచ్చే ప్రతిపాదనలు పరిశీలించనుంది. ముఖ్యంగా, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పరిగణనలోకి తీసుకొని, ప్రభుత్వం అవసరమైన రుణాల కోసం సూచనలపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## లారీ ఢీకొట్టిన బస్సులు...

### 40 మంది ప్రయాణికులకు గాయాలు

జోగులాంబ గద్వాల,ఫిబ్రవరి 1(సాక్ష్యం): లారీని బస్సులు ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...ఉండవల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా వద్ద లారీ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో తిరుపతి వెళ్తున్న బస్సు డ్రైవర్ కాళ్లు విరిగాయి. సుమారు 40 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూల్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### కేంద్రం రైతు, పేద, మధ్యతరగతి అనటానికి

# బడ్జెటే సాక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేని విధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అని వెల్లడించారు. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్‌ను రూపకల్పన చేశారన్నారు. పత్తి, పప్పు దినుసులు పండించే రైతులకు లాభదాయకమైన బడ్జెట్ అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని అన్నారు. ఇది సంక్షేమ బడ్జెట్– ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ అని కొనియాడారు. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బడ్జెట్‌పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలని హితవుపలికారు. కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయని... ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయని.. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముందన్నారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముందన్నారు. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతో పాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇది అని తెలిపారు. ఈ బడ్జెట్ రైతులకు వరమన్నారు. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్ (రుణం) లభించే అవకాశముందన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారన్నారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని కోరారు. వివిధ రకాల పంట ఉత్పత్తులను పెంచి రైతులను అధిక ఆదాయం తెచ్చేలా చేసేందుకు నూతనగా 'ధన ధాన్య క్రుషి యోజన పథకం'ను ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. పప్పు దినుసుల కోసం ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో పాటు జాతీయ పత్తి కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో తెలంగాణలో పత్తి, పప్పు దినుసులు పండిస్తున్న రైతులకు అధిక ప్రయోజనాలు కలిగే అవకాశం రావడంతో పాటు గిట్టుబాటు ధర పెరిగే అవకాశముందని వెల్లడించారు. ఉపాధి అవకాశాలను పెంచి యువతను వ్యాపార, పారిశ్రామికవేత్తలను చేసేందుకు బడ్జెట్‌లో వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రుణ పరిమితిని పెంచడం ఆహ్వానించదగ్గర పరిణామమన్నారు. ఎంస్ఎంఈ రుణాలను రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు పెంచడంతో పాటు స్టార్టప్‌లకు రూ.20 కోట్ల వరకు రుణాలిస్తామని బడ్జెట్‌లో పేర్కొనడం ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలగబోతోందన్నారు. విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్‌ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్‌ను రూపొందించడం గొప్ప విషయమన్నారు. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉందన్నారు. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్.. మధ్య తరగతి ప్రజల డ్రీమ్ బడ్జెట్ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ద్వారా తెలంగాణకు జరిగే లబ్ధిని వివరించారు. 'ఈ బడ్జెట్ ఎంతో ప్రత్యేకమైంది. పేదరిక నిర్మూలన, మౌలిక వసతుల కల్పనకు కేంద్రం ప్రాధాన్యం ఇచ్చింది. పేదలు, మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ఎంతో మేలు చేసేదిగా ఉంది. రూ.12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చి.. మోదీ సర్కార్ ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్నప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వేసిన మొదటి అడుగు ఇది. కొవిడ్, ఆ తర్వాత యుద్ధాల కారణంగా చాలా దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు ఒడిదొడుకులు ఎదుర్కొంటున్నాయి.

తెలంగాణకు ఏమిచ్చారని డిబేట్‌లలో కొందరు అంటున్నారు. కేంద్రం అమలు చేసే అన్ని పథకాల్లో తెలంగాణ కూడా భాగస్వామిగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లలో ఎంఎస్ఎంఈలకు బడ్జెట్లో రూ.1.50లక్షల కోట్లు కేటాయించారు. ఇందులో తెలంగాణకు కూడా లబ్ధి చేకూరుతుంది. రాష్ట్రంలో 10లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 27 రంగాల్లో స్టార్టప్ కంపెనీలు ఉన్నాయి. వీటి కోసం రూ.10వేల కోట్లతో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీని ద్వారా తెలంగాణలో ఉన్న స్టార్టప్ కంపెనీలకు లబ్ధి చేకూరుతుంది. 50 ఏళ్ల వరకు వడ్డీ రహిత రుణాలతో తెలంగాణకు కూడా లబ్ధి కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఏ సంస్కరణలు తీసుకొచ్చినా.. దాని లబ్ధి తెలంగాణకి, ప్రజలకు ఉంటుంది. ఇప్పటికే అమలవుతోన్న కేంద్ర ప్రభుత్వ పథకాల పరిధిని, నిధుల వాటాను కూడా బడ్జెట్లో పెంచారు. అర్బన్ స్టేట్‌గా ఉన్న తెలంగాణకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయి. రాష్ట్రంలో ఉన్న 125 అర్బన్ లోకల్ బాడీస్‌కు అమృత్ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుంది. స్వనిధి పథకం కింద రాష్ట్రంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్‌కు లబ్ధి చేకూరుతుంది.

# ఇదో దివాళాకోరు బడ్జెట్

మొదటిపేజీ తరువాయి..

ఈ బడ్జెట్ బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ చికిత్స లాంటిది' అంటూ రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. ఎన్డీయే కూటమి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌పై లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈసారి కూడా పేదలు, సామాన్యులకు ఎందులోనూ ఊపశమనం కల్పించలేదన్నాయి. తమ కూటమి అధికారంలో ఉన్నందున బిహార్‌పై అధికంగా వరాలు కురిపించిందని విమర్శించాయి. ఇది కేవలం రాష్ట్రంలో ఎన్నికల సమయం సమీపిస్తున్నందున కేంద్రంలోని భాజపా పన్నుతున్న కుట్రేనంటూ ఆరోపించాయి. మరోవైపు, ఈ బ్జడెట్‌పై ప్రధాని మోదీ సహా భాజపా నేతలంతా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అంటూ ఆర్థిక మంత్రి నిర్మలమ్మను కొనియాడారు. పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బ్జడెట్–2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శిస్తూ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. 'బడ్జెట్' రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది. యావత్ దేశం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో బాధపడుతుంటే.. ప్రభుత్వం మాత్రం కేంద్ర బడ్జెట్‌ను ప్రశంసించే పనిలో బిజీగా ఉందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ బ్జడెట్ ప్రజలను మోసం చేసేలా ఉందని వ్యాఖ్యానించారు. భాజపా తీరు 'అనేక పాపాలు చేసిన తర్వాత.. భక్తి మార్గంలో నడవాలనుకుంటున్నట్లుగా' ఉందని ఎద్దేవా చేశారు. 'గత పదేళ్లల్లో మధ్యతరగతి ప్రజల నుంచి నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.54.18 లక్షల కోట్ల మొత్తాన్ని పన్నుల రూపంలో వసూలు చేసింది. ఇప్పుడు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చింది. కేంద్రం తాజాగా తీసుకున్న నిర్ణయంతో సగటున ఏడాదికి రూ.80 వేలు ఆదా చేసుకోవచ్చని చెబుతున్నారు. దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో పోరాడుతుంటే.. మోదీ ప్రభుత్వం మాత్రం ప్రశంసల కోసం తాపత్రయ పడుతోందని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'ఈ బడ్జెట్‌లో యువత ప్రస్తావనే లేదని, మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని చెప్పిన మోదీ.. వాళ్లకు కూడా మొండి చేయి చూపించారని ఖర్గే విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ ప్రభుత్వం.. ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. 'దళితులు, మైనార్టీలు, వెనుకబడిన వర్గాల వారి పిల్లలకు విద్య, ఆరోగ్యంపై ఎలాంటి ప్రకటన లేదు. ప్రైవేటు పెట్టుబడుల్ని పెంచేందు ఎలాంటి చర్యలు లేవు. ఎగుమతులు, పన్ను శ్లాబుల వివరాలను హైలెట్ చేయడం ద్వారా తమ వైఫల్యాలను కేంద్రం ప్రభుత్వం కప్పిపుచ్చే ప్రయత్నం చేసింది' అని ఖర్గే విమర్శించారు. కేంద్ర బడ్జెపై ఆర్థికశాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం స్పందించారు. చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యానికి మించి ఉన్నాయని వ్యాఖ్యానించారు. ' తాజా బ్జడెట్‌లో కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా చేర్చారు. కానీ, అందులో చాలా పథకాలు ప్రభుత్వ సామర్థ్యాన్ని మించి ఉన్నాయి' అని చిదంబరం మీడియాతో అన్నారు. 'పన్ను చెల్లించే మధ్య తరగతి ప్రజలను, బిహార్ ఓటర్లను బ్జడెట్ ఆకర్షించింది. ఈ బ్జడెట్‌తో ఉద్యోగులు సంతోషంగా ఉంటారు. ప్రజా కార్యకలాపాల నిర్వహణ కష్టతరమవుతుంది' అని చిదంబరం పేర్కొన్నారు. చిదంబరం గతంలో పలుమార్లు ఆర్థిక మంత్రిగా సేవలందించిన విషయం తెలిసిందే. 'వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించింది' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌ను నాడు అరుణ్ జైట్లీ సూచనల మేరకు భాజపా దెబ్బతీసిందని మరో పోస్టులో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించేందుకు.. తాజాగా ఆర్థిక మంత్రి చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ కూడా స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం..



తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది. ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. తెలంగాణకు దక్కింది గుండు సున్నా అని సిఎం రేవంత్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో జరుగుతోంది. రాష్ట్ర కేంద్ర బ్జడెట్, రాష్ట్ర ప్రతిపాదనలు, తదితర అంశాలపై సీఎం సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ఇతర రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. రాష్ట్ర బ్జడెట్ 2025–26కి సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ÷నాన్స్ డిపార్ట్ మెంట్‌కు చేరుకున్నాయి. అందులో భాగంగా ప్రతి శాఖ తమకు అవసరమైన నిధులను డిమాండ్ చేసినట్లు సమాచారం. బడ్జెట్‌లో తెలంగాణకు సంబంధించి ప్రధానమైన అంశాలను, రాష్ట్రం గమనించాల్సిన ప్రతిపాదనలు, అలాగే గడచిన ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలను సమీక్షించారు. దీంతోపాటు రాష్ట్ర మంత్రుల జాబితా, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్య, రవాణా, వ్యవసాయం వంటి పలు రంగాలపై దృష్టిపెట్టి చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం, మంత్రులు తమ శాఖల సమస్యలను ప్రభుత్వానికి సమర్పించడానికి సిద్ధమవుతారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇక్కడ చర్చించిన ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల కోసం మంత్రులు అవసరమైన సూచనలను అందిస్తారు. ఈ సమావేశం రాష్ట్ర ఆర్థిక వ్యూహాన్ని మెరుగుపరచడానికి కీలకమైనదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

### వైద్య విద్యార్థులకు

# శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

రానున్న 10 ఏళ్లలో వందశాతం పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

### బీజేపీతో సీఎం రేవంత్

# చీకటి ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట ఈ రోజు మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తున్న బడే భాయ్– చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా.. వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప.. ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బ్జడెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా,



ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే.. తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. 2025–26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నాం.



ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం. 2024లో ఆంధ్రప్రదేశ్ కోసం, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026లో యూపీ కోసం, 2027లో గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు.. కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయింది. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు రూ. 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు.

# వేతన జీవులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి..

రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0–4 లక్షలు – సున్నా, రూ.4–8 లక్షలు – 5 శాతం, రూ.8–12 లక్షలు – 10శాతం, రూ.12–16 లక్షలు – 15శాతం, రూ.16–20 లక్షలు – 20శాతం, రూ.20–24 లక్షలు – 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది. గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16–20 లక్షలు, రూ.20–24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో గతంలో రూ.15–24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ధి చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100? తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. పాత పన్ను విధానాన్ని మాత్రం ఆర్థిక మంత్రి ఈసారి కదిలించలేదు. దీని ప్రకారం రూ.2.5 లక్షల వరకు పన్ను లేదు. అక్కడినుంచి రూ.5 లక్షల వరకు 5 శాతం, రూ.5,00,001 నుంచి రూ.10 లక్షల వరకు 20 శాతం, ఆ తర్వాత నుంచి



30 శాతం పన్ను విధిస్తారు. ప్రజల చేతిలో నగదును పెంచేందుకు, కొత్త పన్ను విధానాన్ని ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా పన్ను శ్లాబులను మార్చడంతో ఉన్నత ఆదాయ వర్గాలను కూడా సంతృప్తి పర్చారు. మధ్యతరగతి వర్గాలు మిగులు ఆదాయాలను సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌మార్కెట్లకు, రియల్ ఎస్టేట్ రంగానికి బూస్ట్ ఇవ్వొచ్చు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న వేతన జీవికి ఇది తీపికబురు. ఈ సందర్భంగా ఆదాయ పన్ను విధానంలో సంస్కరణలకు కేంద్రం కీలక ముందడుగు వేసింది. వచ్చే వారం ఆదాయ పన్నుపై బిల్లును తీసుకురానున్నట్లు నిర్మలమ్మ తెలిపారు.'ముందు విశ్వాసం–తర్వాతే పరిశీలన' అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే వారం కొత్త ఆదాయ పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బిల్లు ఆదాయ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది. ప్రస్తుత ఆదాయ పన్ను నిబంధనల్లో సగానికి తగ్గిస్తాం. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరిస్తాం' అని ఆర్థిక మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా వృద్ధులకు నిర్మలమ్మ ఉపశమనం కల్పించారు. 'సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతున్నాం. ఇక, అద్దెలపై వచ్చే ఆదాయంపై టీడీఎస్‌ను రూ.2.4లక్షల నుంచి రూ.6లక్షలకు పెంచుతున్నాం' అని ఆర్థిక మంత్రి వివరించారు. ఇక, ఐటీ రిటర్నుల సమర్పణకు గడువును పెంచారు. ఏదైనా మదింపు సంవత్సరానికి అప్‌డేటెడ్ రిటర్నులు సమర్పించేందుకు ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాలపరిమితిని నాలుగేళ్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉన్నత విద్య కోసం తీసుకునే రుణాలకు టీసీఎస్‌ను మినహాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉన్న అనవసర సెక్షన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. బిఎన్ఎస్ స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తామని, లిటిగేషన్లు తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం ఉంటుందని వివరించారు. మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత పన్ను విధానం తీసుకొస్తామని ప్రకటించారు. టిడిఎస్ పై మరింత క్లారిటీ ఇస్తామని, సీనియర్ సిటిజన్స్‌కు టిడిఎస్ మినహాయింపులు ఉంటాయని అన్నారు. స్వయం సహాయక గ్రూపులకు గ్రామీణ్ క్రెడిట్ కార్డులు ఇవ్వడంతో పాటు 6 లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌పై పన్నుల తగ్గిస్తామన్నారు. ఇవి బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం క్లీన్‌టెక్ మిషన్ ఏర్పాటు చేస్తామని, మరో 120 రూట్లలో ఉడాన్ పథకం అమలు చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ డిఐలకు అనుమతి ఉంటుందని, ప్రీమియం మొత్తాన్ని దేశంలోనే పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థలకు అనుమతి ఇస్తామని నిర్మలా చెప్పారు.

## సుపరిపాలన అందించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలీ



మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**సాక్ష్యం (మెదక్ ప్రతినిది)** శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయపాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు.ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు.అధికారులు సిబ్బంది సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.సామాజిక కార్యక్రమాల్లో , సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అదికారులు పాల్గొనలన్నరు.అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు పులిహోర ప్యాకెట్ల పంపిణీ



* విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి
* విద్యార్థి విద్యార్థినీలు గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలలో రాణించాలి
* నార్కట్ పల్లి సిఐ కె. నాగరాజు

**చిట్యాల ఫిబ్రవరి 01(సాక్ష్యం న్యూస్):** నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండల కేంద్రంలో గ్రీన్ గ్రో పాఠశాల గ్రౌండ్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ బాల బాలికల త్రో బాల్ ఎంపిక కు విచ్చేసిన క్రీడాకారులకు గ్రీన్ గ్రో హైస్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ చిట్యాల ఆధ్వర్యంలో పులిహోర ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ కె. నాగరాజు హాజరై క్రీడాకారులకు పులిహోర ప్యాకెట్లను అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ యువత క్రీడల్లో గ్రామాలు, పట్టణాల నుండి అంతర్జాతీయ స్థాయి వరకు రావాలని అన్నారు. బాల బాలికలు విద్యార్థులు గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయ వరకు క్రీడల్లో రాణించి తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహ, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, పాటి మాధవ రెడ్డి, కర్నాకర్, కంబంపాటి సతీష్, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన జయదేవ్‌ను సస్పెండ్ చేయాలి



* బహుజన్ సమాజ్ పార్టీ
* జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్

**సాక్ష్యం ములుగు ప్రతినిధి జనవరి 01:** జిల్లావిద్యాశాఖధి కార్యాలయంలో ఏ.సి.జి.ఈ , జిల్లా సైన్స్ అధికారిగా పనిచేస్తూ, పరీక్షల్లో చూచి రాతలను ప్రోత్సాహి స్తూ, అక్రమంగా డిప్యూటేషన్లు, పదోన్నతులు ఇప్పిస్తూ అవినీతికి పాల్పడుతున్న అప్పని జయదేవ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని తన జేబు సంస్థగా భావిస్తూ లంచాలకు మరిగిన ఇతని అక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తాను పనిచేయాల్సిన పాఠశాలలో విద్యార్థులు సబ్జెక్టు కొరతను ఎదుర్కొంటున్నను పాఠాలు చెప్పడం తన స్థాయి కాదన్నట్లు ప్రవర్తిస్తున్న జయదేవ్ పై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఇతని అక్రమాలను ప్రశ్నిస్తున్న సంఘాలను బ్లాక్ మెయిల్ చేస్తూ తన పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించడం సిగ్గుచేటన్నాడు.పరీక్షలు, పదోన్నతులు, డిప్యూటేషన్లు, బదిలీలలో దళారీ పాత్ర పోషిస్తూ, ఆర్థిక ఆరాచకత్వానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన జయదేవ్ పై ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా విద్యాశాఖలో అవినీతి అక్రమాలను అరికట్టకపోతే బహుజన విద్యార్థి సంఘాల .సంయుక్త కార్యాచరణతో భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్ట నాయకులు కోలుపుల శ్రీధర్, కర్ని ఈశ్వర్,బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన జిల్లా కార్యదర్శి సాయినాథ్, రమేష్, జగన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి:బిఅర్ఎస్ నాయకులు



రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

**చిట్యాల ఫిబ్రవరి 01(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలో పలు సమస్యల పై మున్సిపల్ కమిషనర్ వీరేందర్ వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా విద్యుత్ దీపాల తొలగించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు జాతీయ రహదారిపై రద్దీ ఎక్కువగా ఉండటంతో రాత్రి వేళలో విద్యుత్ దీపాలు లేక ప్రమాదాలకు జరుగుతున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా జాతీయ రహదారి దాటాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు వేను వెంటనే జాతీయ రహదారి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,మెండే సైదులు,జిట్ట బొందయ్య,రుద్రవరం యాదయ్య, ఆగు అశోక్,సాయిరెడ్డి ప్రతాపరెడ్డి,బొలుగురి సైదులు, ఉప్పలపల్లి నగేష్,వల్లమల్ల యాదగిరి,వనపర్తి శేఖర్, ఎండి ముజీఫ్ ఖాన్,ముజుబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపుకు అన్నిఏర్పాట్లు చేయాలి

* అధికారులకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచన
* ఆర్జాల బావి వేర్ హౌసింగ్ గోదామును పరిశీలించిన కలెక్టర్



**నల్గొండ పిబ్రవరి 01(సాక్ష్యం న్యూస్):** వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాము లో ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్ ను పరిశీలించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఇతర సంబంధించిన అధికారులతో కలిసి అర్జల భావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును పరిశీలించారు. కాగా ఎన్నికల సంఘం వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనెల 28 న ఈ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందులో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపటెందుకుగాను ఆర్జాల బావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును ప్రతిపాదించేందుకు ఆమె పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా గోదాంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు, అందుబాటులో ఉన్న స్థలం, తదితరాలన్నింటిని జిల్లా ఎస్పీ అధికారులతో భేరీజు వేసుకున్న అనంతరం ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేటినుండి చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు



* ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
* ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశం
* జిల్లా ఎస్పీ, అధికారులతో కలిసి చెరువుగట్టు సందర్శన



**నల్గొండ, ఫిబ్రవరి 01(సాక్ష్యం న్యూస్):** నేటి నుండి ప్రారంభం కానున్న చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరోసారి ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,సంబంధిత అధికారులతో కలిసి చెరువుగట్టును సందర్శించారు. ఇదివరకే చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ గతంలో జారీచేసిన ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని పునర్ఘటించారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమైన రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్లు, టికెట్ కౌంటర్లు, తాగునీరు, వేచి ఉండేందుకు టెంట్లు, అన్ని ఏర్పాట్లు మరోసారి సమీక్షించుకొని ఎవరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉత్సవాలను నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, నార్కెట్పల్లి తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తి హక్కుదారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**చిట్యాల ఫిబ్రవరి 01(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలో కులవృత్తి హక్కుదారుల సంక్షేమ సంఘం శనివారం నాడు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నాగిల్ల లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులుగా దౌలతాబాద్ వాసుదేవ శర్మ,అధ్యక్షులు పోకల రమేష్,కార్యనిర్వాహక అధ్యక్షులు సిలువేరు శేఖర్, ప్రధాన కార్యదర్శి సిలివెరు యాదగిరి,ఉపాధ్యక్షులు సిలువేరు అంజయ్య, సలహాదారులు అమరోజు వెంకటేశం,ఎద్దులపూరి కృష్ణ, కోశాధికారి జిట్టా రాజయ్య, కార్యదర్శులు జిట్టా స్వామి, చినపాక నాగరాజు,సహాయ కార్యదర్శులు శ్రీరాములు,నాగిళ్ల ప్రసాద్,సిలివేరు చంద్రయ్య,ప్రచార కార్యదర్శులు బోడ ఉషయ్య, అమరోజు మహాలింగం,దామనూరి సైదులు,ఆర్గనైజింగ్ కార్యదర్శులు దాసరి స్వామి, అమరోజు మధుసూదన్,సిలువెరు యాదయ్య,కార్యవర్గ సభ్యులు దామనూరి కనకయ్,ఆమనకంటి రంగయ్య,పాల యాదయ్య, దామనూరు రవి,దాసరి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



* ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
* ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
* రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడి
* ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం

**మెదక్ ప్రతినిధి: ఫిబ్రవరి 2(సాక్ష్యం):** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ , మెదక్ జిల్లాలో ఎన్నికల నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సింగర్ సంధ్య పటేల్ కామ్రేడ్ గద్దర్ అన్న జయంతి సందర్భంగా గణనివాళి



**జహీరాబాద్** అల్లీపూర్ బల్ నగర్ సింగర్ సంధ్య పటేల్ శుక్రవారం రోజు గద్దర్ గారి 77 వ జయంతి సందర్భంగా హైద్రాబాద్ లోని మాదాపూర్ సాంస్కృతిక సారథి కార్యాలయం అయన పాటలను మాటలను తలుసుకొని గద్దర్ గారికి గణ నివాళి అర్పించారు. సింగర్ సంధ్యా పటేల్ మాట్లాడుతు గద్దర్ బిడ్డలు గా తన ఆశయాలను ముందుకు తీసుకపోతం గద్దర్ గారు వేసిన విత్తనం ఏ ఈరోజు ఈ కవులు కళాకారులు అంటూ గణనివాళులు అర్పించిందిజోహార్ కామ్రేడ్ గద్దర్ అన్న

## వేసవిలో మంచినీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు



**చిట్యాల ఫిబ్రవరి 01(సాక్ష్యం);** చిట్యాల మండలంలో వేసవిలో మంచినీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా త్రాగు నీరు అందించుటకు ముందస్తుగా తగు చర్యలు చేపట్టడానికి స్పెషల్ డ్రైవ్ ఈ నెల1నుండి 10 వరకు నిర్వహించడం జరుగు తుందని ఈ స్పెషల్ డ్రైవ్ లో ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, ఇంట్రా ,గ్రిడ్ఏఈలు, సెక్రటరీ టీం గా ఏర్పడి గ్రామంలోని పంపుసెట్లలో మరమ్మత్తులు పైప్ లైన్లు లీకేజీలు మరమ్మత్తులు గుర్తించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అద్దె బోర్ల రైతుల వివరా లను సేకరించి వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తుగా తగు చర్యలను తీసుకోవడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని మిషన్ భగీరథ ఏఈ ఇంట్రా టి.సత్యం ప్రకటన లో తెలిపారు.

## రామచంద్రం జ్ఞాపకార్థం విద్యార్థులకు పెన్నులు ఫ్యాడ్స్ పంపిణీ



**చిట్యాల ఫిబ్రవరి 01(సాక్ష్యం);** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రాచమల్ల రామచంద్రం జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫ్యాడ్స్,పెన్నులు అట్లాస్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ రాచమల్ల రామచంద్రం నీతి నిజాయితీతో గ్రామ సర్పంచ్ గా ఇరవై ఐదు సంవత్సరాలు గ్రామానికి సేవ చేశారు విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని బాగా చదివి వివిధ రంగాలలో ఉన్నత స్థానంలో ఎదగాలని అన్నారు. అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో పదవుల కోసం అడ్డదారులు తొక్కుతున్నారు.కానీ రామచంద్రం చివరి శ్వాస వరకు తను నమ్మిన సిద్ధాంతంతో సమాజ మార్పు కోసం పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు బూరుగు గోపికృష్ణ,రాచమల్ల శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పందిరి రమేష్,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్డగోని మహేష్, చిట్యాల పట్టణ అధ్యక్షులు అవిశెట్టి కిరణ్,డివైఎఫ్ఐ నాయకులు బూరుగు శ్రీనివాస్,చింతపల్లి కృష్ణయ్య,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జిట్టా సురేష్,డాక్టర్ రాచమల్ల శ్యాంసుందర్,కొంపల్లి భరత్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో ములుగు పోలీసుల పతకాల పంట



**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 01(సాక్ష్యం):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో ములుగు జిల్లా పోలీసులు 9 విభాగాల్లో 12 మంది క్రీడాకారులు ఏకంగా 12 పతకాలను సాధించి రికార్డు సృష్టించారు. ఇందులో రెండు బంగారు పతకాలతో పాటు మూడు రజతం, నాలుగు కాంస్యం పతకాలను గెలుచుకున్నారు. 400 మీ. రన్నింగ్ మహిళల విభాగంలో సరస్వతి బంగారు పతకం సాధించగా, 4.400 మీ. రన్నింగ్ మహిళల విభాగంలో అనూష, పూజ లు బంగారు పతకాలు గెలుచుకున్నారు. రెజ్లింగ్ గ్రీకో రోమన్ విభాగంలో ఆర్ఎస్ఐ రాకేష్ వెండి పతకం సాధించగా, బాస్కెట్ బాల్ విభాగంలో హరీష్ వెండి పతకం గెలిచారు. బ్యాడ్మింటన్ మిక్స్డ్ డబుల్స్ విభాగంలో అనిల్, అనూష లు వెండి పతకం గెలుచుకున్నారు. కరాటే విభాగంలో ఆర్ ఐ సంతోష్ కాంస్య గెలుచుకోగా, రెజ్లింగ్ గ్రీకో రోమన్ విభాగంలో ఆర్ఎస్ఐ అశోక్ కాంస్య పతకం సాధించగా, బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో పిసి అనిల్ కాంస్య పతకం సాధించారు. రెజ్లింగ్ ఫ్రీ స్టైల్ విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం గెలుచుకోగా, బాక్సింగ్ విభాగంలో పిసి వినోద్ కాంస్య పతకం సాధించాడు. జూడో విభాగంలో ఏ ఆర్ హెచ్ సి అమిత్ కుమార్ సింగ్ కాంస్య పతకం, జూడో విభాగంలో నాగరాజు కాంస్య పతకాలను గెలుచుకొని, రాష్ట్ర పోలీసు పతకాల జాబితాలో కాళేశ్వరం జోన్ ని మూడో స్థానంలో నిలిపి చరిత్ర సృష్టించారు. పతకాలను గెలిచిన 12 మంది పోలీస్ క్రీడాకారులకు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ అభినందనలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి త్రో బాల్ క్రీడాకారుల ఎంపిక



## క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి: ఎంఈఓ

**చిట్యాల ఫిబ్రవరి 01(సాక్ష్యం);** చిట్యాల పట్టణంలో గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ స్టేట్ త్రో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి సబ్ జూనియర్ రాష్ట్రస్థాయికి త్రోబాల్ క్రీడాకారుల ఎంపిక నిర్వహించడం జరిగింది. క్రీడాకారులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పలు పాఠశాలల నుండి పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ సైదా నాయక్, పూర్ణచందర్ రాజు విచ్చేసి మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడలు ఆడటం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి విచ్చేసిన క్రీడాకారులకు చిట్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహారం ను సిఐ కైగూరి నాగరాజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ టి.కృష్ణారెడ్డి,కోశాధికారి ఎస్కె జమీల్,వైస్ ప్రెసిడెంట్ చిత్ర శేనోయి, ఉమ్మడి జిల్లా సెక్రెటరీ మోత్కూరు యాదయ్య,గ్రీన్ గ్రో పాఠశాల చైర్మన్ బండి వీణా అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్,వ్యాయామ ఉపాధ్యాయులు గంగాపురం రాము,ఏలుగు చంద్రశేఖర్,జానకి, గంగ, సాయి, ఆవుల చంద్రశేఖర్,కే వెంకటేష్,బింగి శ్రీనివాస్, పి సాయి, పవన్,చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహ, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్,పాటి మాధవరెడ్డి, కరుణాకర్, సతీష్,వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి



## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి: ఫిబ్రవరి 2(సాక్ష్యం):** కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం అదనపు కలెక్టర్ నగేష్ వివిధ శాఖల అధికారులతో ఈ ఆఫీస్ విధానం, అధికారుల సమయ పాలన, , ప్రత్యేక అధికారులు మండలాలలో క్షేత్ర స్థాయి పర్యటనలు సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా ఫైల్స్ ప్రతిదీ ఈ ఆఫీస్ విధానంలోనే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని చెప్పారు, ఈ ఆఫీస్ విధానాన్ని పగడ్బందీగా అమలు జరగాలని సూచించారు. ఈ ఆఫీస్ విధానం అనేది ఒక సమర్థవంతమైన పాలనకు దిక్సూచిగా పనిచేస్తుందని తెలిపారు. ఈ ఆఫీసులో ఫైల్స్ పంపినప్పుడు అధికారుల దగ్గర ఎన్ని రోజులు పెండింగ్ ఉన్నాయో అనేది స్పష్టంగా తెలుస్తుందని అందువల్ల కలెక్టర్ తో సహా ప్రతి ఆఫీసర్ పై జవాబుదారితనం పెరుగుతుందని తెలిపారు. అధికారులు సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పర్యటించాలన్నారు.

సామాజిక కార్యక్రమా ల్లో,సామాజిక రుగ్మతలు నియంత్రించడంలో అధికారు లు పాల్గొనలన్నారు.అధికారులందరూ తుచ తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించలాన్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రావి చెట్టు హనుమాన్ దేవాలయ భక్త బృందం సేవా అభినందనీయం



* మానవ సేవయే..మాధవ సేవా గా ఆసుపత్రి లో అన్నదానం నిర్వహించడం గొప్ప కార్యక్రమం...

**సిద్దిపేట,సాక్ష్యంన్యూస్:** సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రతి మంగళవారం,శనివారం రోజున సిద్ది పేట రామ రాజు రావి చెట్టు హనుమా న్ దేవాలయం భక్త బృందం ఆధ్వర్యం లో ఆసుపత్రి పేషంట్స్,పెషేంట్స్ కు సం బంధించిన అటెండర్స్ కు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్బంగా మాట్లాడుతు మానవ సేవయే మాధవ సేవా అనే విధంగా అన్నదానాలకు కేరాఫ్ అడ్రెస్ గా శ్రీ రామ రాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయం ట్రస్ట్, భక్త బృందం అని, అదే స్పూర్తి తో ఆసుపత్రి కి వచ్చే పేద వారికి అన్నం పెట్టె కార్యక్రమం చేయ డం అభినందనీయమన్నారు.

హను మాన్ భక్త బృందం ప్రతి మంగళవారం, శనివారం,వారి పుట్టిన రోజు,పెళ్లి రోజు నా కూడా ఇక్కడ అన్నదానం నిర్వ హించె గొప్ప కార్యక్రమం చెప్పట్టి ఎంతో మంది ఆదర్శం గా నిలుస్తున్నరన్నా రు. ఈ సందర్బంగా పేషంట్స్ కు అన్నం పెట్టి ఆప్యాయంగా పలకరించారు. ఆసుపత్రి సౌలత్ ల పై అడిగి తెల్సుకున్నారు.

# పెద్దమ్మ ఆశీస్సులతో ఈ తొర్నాలకు గోదావరి జలాలు...




* పెద్దమ్మ దీవెన తో అందరికి అన్నింటా మంచి జరగాలి..
* సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం లోని పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ...

**సిద్దిపేట సాక్ష్యం న్యూస్:** సిద్దిపేట రూరల్ మండలం తొర్నాల గ్రామం లో జరుగుతున్న పెద్దమ్మ అ మ్మవారి ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అమ్మవారిని దర్శించు కొని పూజలు నిర్వహించారు.ఈ సం దర్బంగా మాట్లాడుతు కాలం తో పని లేదు కాళేశ్వరం నీళ్ల తో రంగనాయక సాగర్ ద్వారా పుష్కళంగా గోదావరి జలాలు వస్తున్నాయని. అమ్మవారి ఆశీస్సుల తో గోదావరి జలాలతో గ్రామ గత మూడు ఏళ్లుగా రెండు పంటలు పండిస్తూ రైతులు సంతోషం గా ఉన్నా రన్నారు.అమ్మావారి దయ దీవెన మన అందరి పై ఎల్లప్పుడూ ఉండాలని అం దరికి అన్నింటా మంచి జరగాలని ఆకాంక్షించారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**సాక్ష్యం న్యూస్ మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి.1:** రాబోయే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్దత పై స్థానిక సంస్థల, రెవిన్యూ అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారీ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓ లు ఈ అంశం పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని కలెక్టర్ సూచించారు.అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, స్థానిక సంస్థ ఎన్నికలు వేరువేరుగా ఉంటాయని, స్థానికత పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలను విభజించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకుని సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఓ హరి ప్రసాద్, జడ్పీ సీఈవో పురుషోత్తం, సి.పి.ఓ సుబ్బారావు, డి.ఈ.ఓ డాక్టర్ రవీందర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ రాములు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలి



* మున్సిపల్ కార్మికులపై పని భారం తగ్గించాలి
* మున్సిపల్ కార్మికుల హక్కుల సాధనకు సిఐటియు పోరాటం

నారాయణఖేడ్ పట్టణంలో అధిక సంఖ్యలో కొత్త కాలనిలు ఏర్పడ్డావి కావున మున్సిపల్ వర్కర్ ని పెంచుకోవాలని ఈరోజు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ గారికి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో అధిక సంఖ్యలో కొత్త కాలనీలో ఏర్పడడంతో పట్టణ మరింత అభివృద్ధి దశలో వెళ్తున్న సందర్భంగా మున్సిపాల్టీలో తక్కువ వర్కర్స్ ఉండడంతో పని భారం పెరగడం వల్ల వర్కర్స్ అనారోగ్య పాలు అవుతున్న పరిస్థితి ఉందన్నారు కావున మున్సిపల్ పట్టణం కు అనుకూలంగా మరో 20 మంది వర్కర్లను నియమించాలని అన్నారు నలుగురు చేయాల్సిన పని ఇద్దరే చేయడంతో ఇబ్బందులు పడుతూ చాలామంది గతంలో పని మాలిన పరిస్థితి ఉందన్నారు వర్కర్లకు నెలవారీగా సబ్బులు సరుపులు అందించాలని సూచించారు పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని అన్నారు జిల్లాలో అన్ని మున్సిపాలిటీ పరిధిలో భాగంగా ఒక్క పూట పని జరుగుతుందని నారాయణఖేడ్ పట్టణంలో కూడా ఒక్క పూట పని చేపించాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ నెల 10 నుండి ఒక్క పూట పని పెడతామని ప్రతి నెల సరుకులు అందే విధంగా చూస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది వర్కర్లకు పని భారం పెంచకుండా వర్కర్ల సంఖ్య పెంచుకోవాలని కోరడంతో వర్గాలను పెంచుకుంటామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు శకుంతల కుమార్ కోశాధికారి సిద్ధమ్మ ఉపాధ్యక్షులు సుధాకర్ ఏసు సుశీల మరియమ్మ బేబీ సాయమ్మ సాయిలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

## అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్



**సిద్దిపేట సాక్ష్యం న్యూస్:** శనివారం సమీకృత జిల్లా కార్యలయా ల సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ కరీంనగర్-అదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ,ఉపా ధ్యాయ నియోజకవర్గ మరియు వరం గల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ని యోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ సంబం ధిత ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఎల క్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కరీంనగ ర్-అదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ,ఉపాధ్యాయ నియోజకవర్గ మరియు వరంగల్-ఖ మ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసింది కావునా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున వివిద రాజకీయ పార్టీలు ఈసిఐ సూ చించిన మార్గదర్శకాలను తప్పనిస రిగా పాటించాలని తెలిపారు.అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్ లాగానే ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్లు ఉంటాయనే అభిప్రాయా న్ని తుడిచిపెట్టి ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ భిన్నమైన పద్దతీలో ఉంటుంది కావున మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఓటర్లను ప్రలోభాలకు గురి చెయ్యడం,వివిధ ఫంక్షన్ల పేరుతో పార్టీల మీటింగ్ పెట్ట డం, ఓటర్లను దూరాభారం కోరకు పో లింగ్ స్టేషన్ వరకు తీసుకురావడం మరియు పట్టభద్రుల,ఉపాధ్యాయుల కోసం పాఠశాలల్లో ప్రచారం చేయడం వంటివి జరగకుండా చూసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచిం చారు.అలాగే ఓటరు అప్లయ్ చేసుకు న్న ప్రతి ఒక్కరి వివరాలను ఆయా స్థా యుల్లో వెరిపై చేశాకే పైనల్ లిస్ట్ వస్తుందని తెలిపారు.రాజకీయ పార్టీ ప్రతిని ధులు అధికారులకు ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ విజయవంతం చేసేందుకు మీ వంతు సహకారం అందించాలని తెలి పారు.ఈ సమావేశం లో కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్,కాంగ్రెస్ పార్టీ ప్రతి నిధి ప్రభాస్,బిజెపి పార్టీ ప్రతినిధి వీభుషన్ రెడ్డి,ఎంఐఎం పార్టీ ప్రతినిధి ఎండి. మునిద్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి హైస్కూల్‌లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ ( సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల వలె పిల్లలకు పాఠాలు బోధించారు.విద్యార్థులు తమ అనుభవాలను తెలుపుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమన్నారు. విద్యార్థులకు పాఠాలు నేర్పించడం వెనక ఉపాధ్యాయుల ఎంతో కృషి ఉందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఎంతో మంది భావిభారత పౌరులను తీర్చిదిద్ది, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకాలుగా ఉండే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన తీరును కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డీఈఓ ఎండి షిఫా మెహవిన్ , ఎంఈఓ గా పూజిత , చైర్మన్ గా ఆయేషా, ప్రిన్సిపల్ గా అక్షిత రెడ్డి సుమారు 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతులకు కదం తొక్కండి..




## - ఎమ్మార్పీఎస్ మరిపెడ ఉపాధ్యక్షుడు తప్పెట్ల సురేష్

**సాక్ష్యం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రతినిధి ఫిబ్రవరి 02:** ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలు గా వర్గీకరించాలని సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాల ని కోరుతూ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు వెయి గొంతుల కార్యక్రమానికి కదం తొక్కాలని వెంకంపాహడ్ గ్రామం లో మరిపెడ మండలం ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు తప్పెట్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ ఫలాలను ఒక సామాజిక వర్గం వారే లబ్ది పొందుతూ వచ్చారన్నారు. ఈ రిజర్వేషన్లు మాల మాదిగల పంచాయతీ కాదని 59 ఉప కులాలకు సంబంధించిందని తెలిపారు. సుప్రింకోర్టులో ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు ఇచ్చారని, దీనిని మాల సామాజిక వర్గం వారు అడ్డుకోవడం మంచిది కాదని తెలిపారు. ఆరు నూరైనా వర్గీకరణ జరిగితీరుతుందన్నారు. తమ నాయకుడు మందకృష్ణను విమర్శిస్తే సహించేది లేదన్నారు.ఫమూడు దశాబ్దాలగా ఏబీసీడీ వర్గీకరణతో పాటు సామాజిక ఉద్యమాలు శాంతియుతంగా నడుపుతున్న మందకృష్ణ మాదిగ కు కేంద్రప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ఇవ్వడం మాదిగ జాతికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకంపాహడ్ గ్రామ అధ్యక్షుడు తప్పెట్ల వెంకన్న ప్రధాన కార్యదర్శి తప్పెట్ల వెంకన్న గుర్వాయ తప్పెట్ల రామలింగం తప్పెట్ల ఎల్లయ్య తప్పెట్ల వెంకన్న తప్పెట్ల బాబు మదాసు వెంకన్న తప్పెట్ల నగేష్ తప్పెట్ల ముత్తిలింగం ఇతరులు పాల్గొన్నారు.

# 2025-26 బడ్జెట్ అద్భుతంగా ఉంది

## -బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డి



**సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :** 2025-26 బడ్జెట్ అద్భుతంగా ఉం దని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగా డి మోహన్ రెడ్డి శని వారం ప్రకటనలో పేర్కొన్నారు. రూ. 12 లక్షల వరకుపన్ను మినహాయింపు విప్లవాత్మకం అన్నారు. ఈ బడ్జెట్ వల్ల ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవుతుంద న్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి బడ్జెట్ అనుకూలంగా ఉందన్నారు. ఈ బడ్జెట్‌లో రైతులు, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి నట్లు ఆయన తెలిపారు.కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రైతులకు రూ.5 లక్షల వరకు రుణం అందుతుందని తెలిపారు. పేద,మ ధ్యతరగతి,యువత,రైతు సంక్షేమానికి ఉపయోగపడే బడ్జె ట్ పై విపక్షాలు విమర్శలు మాని సహకరించాలని మోహన్ రెడ్డి కోరారు.

# కోదాడ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం



**కోదాడ ఫిబ్రవరి 1 (సాక్ష్యం)** తెదేపా కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషితోనే సభ్యత్వ నమోదులో కోదాడ నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెదేపా రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. శనివారం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 5193 సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రస్థాయిలో తాను రెండో స్థానంలో నిలవడం కార్యకర్తల కృషితోనే సాధ్యమైందన్నారు. మండల పార్టీ నాయకులు దొడ్డ గురవయ్య, కొల్లు నరసయ్య, భయ్యా నారాయణ, పిట్టల శోభన్ బాబు, కొల్లు గురవయ్య, చాపల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, ఏటుకూరి సురేష్, కొల్లు సత్యనారాయణ, థామస్, రామ్మోహన్ రావు, హనుమంతరావు, శివ,బాబా, నరేష్ పాల్గొన్నారు

# విద్యార్థులకు పుస్తకాలు, పలకల పంపిణీ




**కోదాడ ఫిబ్రవరి 1 (సాక్ష్యం)** వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం ప్రాథమిక పాఠశాల వెంకట్రామపురం (అనంతగిరి మండలం) స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు పలకలు,నోటు పుస్తకాలు ,స్టేషనరీ, బిస్కట్ పాకెట్స్ ను వాసవి క్లబ్ సెక్రటరీ నరేందర్ సహకారంతో పంపిణి చేయడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు దాతను అభినందించారు. సెక్రటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, IPC చల్లా విజయ శేఖర్,ఉపాధక్షుడు రంగా కోటేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వోరుగంటి రంగారావు ,ఉపాధ్యాయులు ముత్తవరపు శ్రీనివాసరావు ,తంగెళ్ల విజయలక్ష్మి పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు విరాళంగా అందించిన మాజీ మంత్రి



ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట,సాక్ష్యంన్యూస్:** సిద్దిపేట నియోజకవర్గం లోని నంగు నూర్ మండలం వెంకటాపూర్ గ్రామం లో నూత నంగా నిర్మించిన హనుమాన్ దేవాలయం కు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రూ.1 లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు.గ్రామం లో నూత నంగా హనుమాన్ దేవాలయం నిర్మిం చామని వచ్చే నెలలో ప్రతిష్టా కార్యక్రమం ఉంది మీ వంతు సహాయం కావా లని ఇటీవల గ్రామస్తులు,ఆలయ కమి టీ సభ్యులు కలిసారని ఈ సందర్భంగా గ్రామస్తులు,ఆలయ కమిటీ నిర్వాహకు లని పిలిచి లక్ష రూపాయలను అందజే శారు.ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా చే యాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,ఆలయ నిర్వాహకులు హరీ ష్ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## లైసెన్స్ ఉన్న తుపాకులను స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించాలి



-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

**సిద్దిపేట,సాక్ష్యంన్యూస్:** గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసె న్స్ ఉన్న తుపాకులను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో 08-02-2025 రోజు లోపు డిపాజిట్ చేయాలనీ ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధ నల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చన్నారు.08-02-2025 లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకో వడం జరుగుతుందని, పారదర్శకంగా విష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ఎలక్షన్ కమిషన్ ఆదే శాలను ప్రజలు ప్రజా ప్రతినిధులు తూ చా తప్పకుండా పాటించాలని సూచిం చారు.

## పెట్రోల్ పంపును సందర్శించిన డిఐజి



డాక్టర్ గజరావు భూపాల్

**సిద్దిపేట,సాక్ష్యంన్యూస్:** డిఐజి డాక్టర్ గజరావు భూపాల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ తో కలిసి పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా నూతనం గా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును,పోలీస్ కన్వెన్షన్ సెంటర్ను పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని కార్యాలయంలో ఉన్న స్పెషల్ బ్రాంచ్,సిసిఆర్బి,కమాండ్ కం ట్రోల్ రూమ్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా డిఐజి వెల్ఫేర్ గజరావు భూపాల్,మా ట్లాడుతూ పోలీస్ కన్వెన్షన్ సెంటర్, ఎదురుగా విశాలమైన పార్కింగ్ తో అద్భుతంగా నిర్మించడం జరిగిందని, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యా లయం పచ్చదనం పరిశుభ్రతతో చాలా బాగుందని అభినందించారు.పోలీస్ కన్వెన్షన్ సెంటర్ మెయింటెనెన్స్ బా గుందని అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషన ర్ మాట్లాడుతూ పోలీస్ పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోనికి తీసుకొని వస్తామని ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించడం జరుగుతుందని తెలి పారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్,సీసీ నితిన్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్మింగ్‌లో కాంస్య పతకం అందుకున్న స్విమ్మర్ రాజు



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ ( సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం అందుకున్నారు.రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడలు 28 జనవరి నుండి 01 ఫిబ్రవరి వరకు 3వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2025 కరీంనగర్ జిల్లాలో నిర్వహించారు. స్విమ్మింగ్ 100 మీటర్స్ బటర్ ఫ్లై విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) ను తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ ఐజి రమేష్ రెడ్డి చేతుల మీదుగా వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు)కు అందుకున్నారు.ఈ సందర్భంగా స్విమ్మర్ రాజు ఈత పోటీలలో కాంస్య పతకం సాధించినందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా (ఐపిఎస్), వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ జట్టు మేనేజర్ ఏ.సి.పి నాగయ్య, స్విమ్మింగ్ ఇంచార్జ్ ఆర్.ఐ (ఎం.టి ఓ) టీ.శ్రీధర్, పోలీస్ ఉన్నతాధికారులు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.

## అత్యవసర సమయంలో కానిస్టేబుల్ రక్త దానం




సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :సిద్దిపేట పట్టణానికి చెందిన మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆప రేషన్ సమయంలో O పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న సిద్ది పేట రూరల్ కానిస్టేబుల్ మహేష్ వెం టనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసు పత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చికి త్స పొందుతున్న వారి యొక్క కుటుం బ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృ తజ్ఞతలు తెలిపారు.

## ఒలింపిక్ క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలి





* ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
* కింగ్ షోటోకాన్ కరాటే విద్యార్థులకు ఘన సన్మానం

**మహబూబ్ నగర్ ప్రతినిధి సాక్ష్యం ఫిబ్రవరి 1:** ఒలింపిక్ క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు అంతర్జాతీయ కరాటే పోటీలకు వెళుతున్న కింగ్ షోటోకాన్ కరాటే ఇండియా విద్యార్థులను శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బీ అతిథి గృహంలో ఎమ్మెల్యే ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీల్లో ప్రతిభచాటి మహబూబ్నగర్ ప్రతిష్టను పెంచాలని కోరారు. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. మహబూబ్నగర్ విద్యానిధి నుంచి రూ.25వేల ఆర్థికసాయాన్ని క్రీడాకారుల ఖర్చుల కోసం అందజేస్తామని హామీ ఇచ్చారు. కింగ్ షోటోకాన్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ అంతర్జాతీయ కరాటే పోటీల్లో ఎండి.హుజేఫా షరీఫ్, పి.సాయి ప్రణీత్, మారియబేగం, సాబేర్ పాషా, సూఫియాన్అలీ, అమాన్అలీ, హఫస్స బేగం, ఆయేషాబేగం, హుమేరాబేగం, బి.నిఖిల్ పాల్గొంటున్నట్లు తెలిపారు. గతంలో కింగ్ షోటోకాన్ విద్యార్థులు నేపాల్, దుబాయ్ లో జరిగిన కరాటే పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, షబ్బీర్, జకీ, కింగ్ షోటోకాన్ ప్యాట్రన్ లక్ష్మణ్, జహంగీర్ పాషా ఖాద్రీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్, కోశాధికారి తిరుపతయ్య, కౌసర్ జహా, నాజియ, అంజనేయులు, అనూష, మహ్మద్ అబ్దుల్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థనిర్మూలన కోసం కృషి చేయాలి



జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ( ఫిబ్రవరి 01):** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ అన్నారు. శనివారం ఆపరేషన్ స్మైల్ 11వ విడతలో భాగంగా 40 మంది బాలకార్మికులకు విముక్తి లభించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ 11వ విడుతలో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజులపాటు జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో 33 మంది మగ పిల్లలు,ఏడుగురు బాలికలు ఉన్నారని , వారిని తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను అభినందించారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (ఫిబ్రవరి 01);** చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాచలం, చర్ల డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారంకై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలను కోరుతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ఇంతవరకు ఒక సమస్యను కూడా పరిష్కారం చేయలేదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హత లేని వారికి ఇచ్చారని ,అర్హులైన వారికి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూములకు పట్టాలిస్తామని పట్టాలు ఇవ్వకపోగా ఫారెస్ట్ వారు దాడులు పెరిగాయని సాగు చేసుకుంటున్నా పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని తెలియజేశారు. కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని లక్ష ఉద్యోగాల హామీని భర్తీ చేయాలని ,విద్యార్థుల రియంబర్స్మెంట్ ఇవ్వాలని ,ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయాలని ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ,ఏజెన్సీలో పీసా యాక్ట్ ,1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

ఈ సమస్యల పరి ష్కారం ,ఆరు గ్యారెంటీల అమలు కోసం చలో హైదరాబాద్ కార్యక్ర మానికి ప్రజలంతా ఐక్యమే అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీమా సమ్మక్క, నందు ,తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

* మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 01):** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య అన్నారు .శనివారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం రోడ్డు మీద ప్రయాణం చేస్తున్న ద్విచక్ర వాహనదారులకు, కారు డ్రైవ్ చేస్తూ ప్రయాణిస్తున్న డ్రైవర్లకు, ఆటో నడుపుతున్న డ్రైవర్లకు, పాదచారులకు. తగు సూచనలు సలహాలు అందించారు .రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తోటి వారికి ఎటువంటి ఇబ్బందీ కలిగించకుండా ప్రయాణం చేయాలని. ద్విచక్ర వాహనం మీద ప్రయాణించేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. కారులో ప్రయాణించే డ్రైవర్ లు సీటు బెల్ట్ తప్పక ధరించాలని వివరించారు. 18సంవత్సరాలు దాటని (మైనర్లు)పిల్లలకు వాహనాలు తల్లిదండ్రులు ఇవ్వరాదని అలా ఇచ్చి ప్రోత్సహించిన వారు శిక్షార్హులవుతారని, మనమే కాకుండా మన తోటి ప్రయాణికులను కూడా గమనిస్తూ ప్రయాణం చేయడం మన బాధ్యతనీ తెలిపారు.ఈ మధ్యకాలంలో చాలామంది వచ్చిరాని డ్రైవింగ్ తో కార్లని నడిపి యాక్సిడెంట్ కి కారణం అవుతున్నారని అన్నారు. డ్రైవింగ్ పూర్తిగా వచ్చిన తర్వాతనే డ్రైవింగ్ చేయాలని, అలాంటప్పుడే మీ కుటుంబ సభ్యులు సంతోషంగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో సిబ్బంది , తదితరులు ,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి టికెట్ పట్లఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సంబరాలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 01,( సాక్ష్యం ) :** ఆల్ఫోర్స్ చైర్మన్ డా.రేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చినందుకు జమ్మికుంట లో టపాకాయ లు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. అనంతరం కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ.... డా.నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులుగా ఉండి అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యను అందిస్తూ ,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ లక్షలాద నిరుద్యోగ యువత ఉద్యోగాల్లో తన పాత్ర క్రియాశీలకమయినదని తను ఉపాధ్యాయుడిగా ఉంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఆల్ఫోర్స్ సంస్థలను ప్రారంభించి కరీంనగర్ పేరును రెండు రాష్ట్రాలకు తెలియజేసిన నరేందర్ రెడ్డి సార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంతే కాకుండా వేలాది నిరుపేదల విద్యార్థులకు ఉచిత విద్యను అందించిన వాళ్ళ బ్రతుకులో వెలుగులు నింపారు.అంతే కాకుండా 55 ఆల్ఫోర్స్ సంస్థలు నిర్మించి,పది వేల ఉపాధ్యాయులకు ఉద్యోగాలు ఇచ్చారని అంతేకాకుండా ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు తన వంతు సహాయం చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఇట్లాంటి వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ , సీనియర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులుజియఉల్ అలీ, అజమాద,సోహల్, సమీర్ ,నరేష్,రాజేష్,బబ్బులు, మహేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ ప్రారంభం



**సాక్ష్యం (పాపన్నపేట):** మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ లో భాగంగా శనివారం స్నాక్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. పదో తరగతి చదివి విద్యార్థులకు గత కొంతకాలంగా ఉదయం సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే, కాగా ఫిబ్రవరి 1 నుండి మార్చ్ 20 వరకు విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి రోజు విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో బెల్లం పట్టీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ ప్రవీణ్, ఉపాధ్యాయులు యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, సిఆర్పి సత్యనారాయణ రెడ్డి, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా సైకిల్ల పంపిణీ



**చిట్యాల ఫిబ్రవరి 01(సాక్ష్యం);** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వెలిజాన్ ఫౌండేషన్ సహకారంతో తొమ్మిదవ తరగతి విద్యార్థినులు పుల్లెంల ఝాన్సీ,బెల్లపు స్నేహిత,జక్కల చిట్టి,పల్లపు ఇందు,నడుంపల్లి అక్షయ లకు ఐదు సైకిలను ఉచితంగా పంపిణీ చేసిన చిట్యాల రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండెబోయిన సైదులు అనంతరం ఆయన మాట్లాడుతూ రోటరీ ఆఫ్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో మహిళలకు కుట్టుమిషన్లు వికలాంగులకు వీల్ చైర్స్ వాటర్ ప్లాంట్స్ లాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేసామని భవిష్యత్తులో రోటరీ క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కంభంపాటి నరసింహ,మారగోని రమేష్,కోశాధికారి ఎడ్ల శ్రీశైలం, మాజీ అధ్యక్షులు మందడి జనార్ధన్ రెడ్డి,కసిరెడ్డి రాజు, గుండెబోయిన శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు చేపట్టాలి: ఎంపిఓ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 01);** వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెక్రటరీలు తమ తమ పరిధిలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం త్రా గునీటిని సరఫరా చేస్తామన్నారు. నీటి సరఫరాను గ్రామాలలో నిరంతరం అందేలా చూస్తామని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరుబావులు, చేతిపంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేస్తామన్నారు.పైప్ లైన్లు మోటార్లను కూడా సరిచూసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. పనులలో నిర్లక్ష్యం తగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు , తదితరులు,పాల్గొన్నారు.



## సైన్స్ పేయర్ లో స్పెషల్ ప్రైజు పొందిన వరుణ్ చక్రవర్తి ని అభినందించిన జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 1: ఎం పి హెచ్ ఎస్ చిన్న రేవల్లి, బాలానగర్ మండలానికి చెందిన విద్యార్థి





వరుణ్ చక్రవర్తి జనవరి నెలలో పాండిచ్చేరి లో నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో స్పెషల్ ప్రైస్ సాధించినందుకు ఆ విద్యార్థిని అభినందించి, తను చేసిన ప్రదర్శన గురించి కలెక్టర్ మేడం గారు పూర్తి వివరాలు తెలుసుకున్నారు అదేవిధంగా గణితంలో ఈ విద్యార్థి చేసిన టీచింగ్ ఎయిడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరియు గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో విద్యార్థి మరియు గైడ్ టీచర్ తో ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు గారు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ ప్రవీణ్ కుమార్ గారు, ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ గారు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి గారు, గైడ్ టీచర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన బొగ్గుఉత్పత్తికి చర్యలు తీసుకోవాలి.. సి అండ్ ఎండి బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,( ఫిబ్రవరి 01): నాణ్యత, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు .శనివారం హైదరాబాద్ సింగరేణి భవనం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాలో జిఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతీ రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలన్నారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. వేసవి సమీపిస్తోండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని,



దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలన్నారు. కర్ణాటక పవర్ కార్పోరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని,సింగరేణి తో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని,ప్రతీ కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్డి.ఎం.సుభానీ, రవి ప్రసాద్, మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు , తదితరులు ,పాల్గొన్నారు.

## వికిసిత్ భారత్ సంకల్పానికి ప్రతీక ఇవాళ్టి బడ్జెట్

– బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి శాంతికుమార్

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 1:



కేంద్ర బడ్జెట్ 2025-26 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదు, ఇది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనికత, స్వావలంబన, వృద్ధి మరియు శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ కు ఒక రోడ్ మ్యాప్ అని బీజేపీ రాష్ట్ర కోశాధికారి బి శాంతికుమార్ అన్నారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుంచి స్టార్టప్ లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాలు కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని, వారి కలను సాకారం చేసే దిశగా సాగింది.సాహసోపేతమైన, సమ్మిళిత మరియు భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న బడ్జెట్ ను రూపొందించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి మరియు ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ కు దేశ ప్రజల తరఫున వారికి ధన్యవాదాలు

# విద్యా నిధికి స్వచ్ఛందంగా విరాళాలు

### శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పలువురు దాతలు జిల్లా కలెక్టర్ కు విద్యానిధి కోసం చెక్కులు అందచేత

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 1: నూతన సంవత్సరం లో మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి ప్రారంభించిన మహబూబ్ నగర్ విద్యానిధికి శనివారం పలువురు స్వచ్ఛందంగా విరాళాలు



అందించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి తో కలిసి 8 మంది దాతలు 3 లక్షల 37 వేల రూ.లు విరాళంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి చెక్కులు అంద చేశారు.విరాళం అంద చేసిన వారిలో మున్సిపల్ కాంట్రాక్టర్ లు,మెప్మా కు చెందిన అర్.పి.లు ఉన్నారు.ఈ సందర్భంగా పత్రికా విలేకరులతో మహబూబ్ నగర్ శాసన సభ్యులు మాట్లాడుతూకొత్త సంవత్సరం లో ఒక మంచి ఆలోచన తో పేద విద్యార్థుల చదువు కోసం మహబూబ్ నగర్ విద్యానిది ప్రారంభించినట్లు మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి తెలిపారు..జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి విద్యా నిది కి దాతలు అంద చేస్తున్నట్లు తెలిపారు.జనవరి నెలలో సుమారు 8 లక్షల 50 వేల రూ.లు దాతలు అంద చేసారని ఆయన వెల్లడించారు.విద్యా నిది విద్యకు సంబంధించి,పాఠశాలల్లో వసతులు, పేద విద్యార్థులు పోటీల్లో పాల్గొనేందుకు విద్యా నిధి ఉపయోగపడుతుందని అన్నారు.విద్యా నిది కి సహాయం అందించేందుకు మంచి హృదయంతో దాతలు ముందుకు వస్తున్నారని తెలిపారు.ఈ సంవత్సరం విద్యా నిది ద్వారా 2 కోట్ల రూ.లు లక్ష్యం గా పెట్టుకున్నట్లు, ఈ లక్ష్యాన్ని అధిగమిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఫిబ్రవరి నెలలో సుమారు 40 లక్షల రూ.లు విద్యా నిధికి దాతలు నుండి సహాయం అందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారుఅన్ని వర్గాల వారు తమ వంతుగా సహాయం అందిస్తున్నారని తెలిపారు.కార్యక్రమాల్లోశాలువాలు, బొకే లకు ఖర్చు చేయవద్దని తెలిపినట్లు,అదే విధంగా జన్మ దినం , పెండ్లిండ్లు, శుభ కార్యాల సందర్భంగా కూడా తమ వంతుగా సహాయం అంద చేస్తున్నట్లు తెలిపారు. పాత పాలమూరు కు చెందిన రమేష్ పాప జన్మ దినం సందర్భంగా 11 వేల 111 రూ.లు అంద చేసారని తెలిపారు.కౌన్సిల్ మీటింగ్ లో బొకే లు శాలువాలు ఖర్చు కు బదులుగా అర్.పి.లు 20 వేల రూ.లు విద్యా నిధికి విరాళంగా అంద చేశారని అన్నారు.అదే విధంగా పలువురు పుస్తకాలు అంద చేశారని, ఈ విధంగా వచ్చిన 10 వేల పుస్తకాలు పాఠశాల విద్యార్థులకు అంద చేయడం జరుగుతుందని అన్నారు.ఈ విద్యా నిది లో ఉద్యోగస్తులు అందరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమం







ను ఉద్యమం గా కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యా నిది ద్వారా విద్యార్థులకు ఉపయోగ పడే ఎన్నో మంచి కార్యక్రమాలు చేసేందుకు ఉపయోగ పడుతుందని అన్నారు.కొనత్ పాలమూరు జడ్.పి. ఉన్నత పాఠశాల లో కొంత మంది ఆకతాయి లు లాబ్ లోకి వచ్చి ధ్వంసం చేసే పరిస్థితి ఉందని తెల్పగానే సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు కాంపౌండ్ వాల్ ఎత్తు కు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సమస్య ను 4 రోజుల్లో పరిష్కరించినట్లు తెలిపారు.మహబూబ్ నగర్ విద్యార్థులు షోటోకాన్ కరాటే పోటీలకు వైజాగ్ వెళ్లేందుకు 25 వేల రూ ల సహాయం అందించినట్లు తెలిపారు. విద్యానిది కి అంద చేసిన ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కలెక్టర్ ఆద్వర్యం లో అకౌంట్







ఓపెన్ చేసి పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.ప్రతి నెల విద్యా నిది కి అందించిన చెక్కులు,డి.డి.,నగదు వివరాలు స్టేట్ మెంట్ తీస్తూ ఎవరు, ఏ తేదీ,ఎంత మేర జమ చేస్తున్నారు వివరాలు శాసన సభ్యులు దగ్గర,సి.పి. ఓ దగ్గర రిజిస్టర్ లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,గ్రంథాలయ సంస్థచైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,డి.సి.సి కార్యదర్శి సి రాజ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభం

### సినీనటి ఊర్వశి రౌతెల్లా స్థానిక ఎమ్మెల్యే యెన్నం చే ప్రారంభం

### అశేషంగా తరలివచ్చిన జనం .

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 1: మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కొత్తగా నిర్మించిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ను డాకు మహారాజు ఫేమ్ ఊర్వశి రౌతెల్ల చేతుల మీదుగా ప్రారంభమైంది. శనివారం సినీనాటి తో పాటు స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కూడా ఈ షాపింగ్ మాల్ విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. అతి తక్కువ ధరకే నానమైన వస్త్రాలు అందించే వస్త్రశాల గా వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా శాలువా పూల బొకే తో













సత్కరించారు. ఈ సందర్భంగా సినీనటి ఊర్వశి రౌతెల్ల మాట్లాడుతూ కుటుంబ సమేతంగా వచ్చే ప్రజలకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అనేక రకాల అధునాతన డిజైన్లతో కూడిన వస్త్రాలను చౌక ధరలోనే అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో అనేక బ్రాంచ్ లతో సంస్థ విస్తరించి ఉందని చెప్పారు. తాను ముంబై లాంటి బ్రాంచ్ లలో షాపింగ్ కి వెళ్లి తనకు మనసుకు నచ్చిన వస్త్రాలను కొనుగోలు చేస్తానని తెలిపారు. నేడు మహబూబ్ నగర్ లోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లో పిల్లలకు పెద్దలకు కూడా అన్ని రకాల వెరైటీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభానికి విచ్చేసిన సినీనటి ఊర్వశి రౌతెల్ల ను తిలకించ డానికి పెద్ద ఎత్తున ప్రజలు

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి

### ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ

### ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 01,( సాక్ష్యం ) : శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.... ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటి ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో



ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు.శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ..... సిరిసిల్ల జిల్లాలో పట్ట భద్రులకు సంబంధించి 28 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 22 వేల 473 మంది ఓటర్లు, ఉపాధ్యాయులకు సంబంధించి 13 మండలాల పరిధిలో 928 మాది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం అధికారుల వద్ద 149 పట్టభద్రులు, 40 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో డిస్పోస్ చేయడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు.

సిరిసిల్ల జిల్లాలో మొత్తం 7 పోలింగ్ కేంద్రాలను పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు కామన్ గా ఏర్పాటు చేశామని అన్నారు. పట్టభద్రులకు ప్రత్యేకంగా 32 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా 6 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రాధాభాయి, రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్

### రెండ్రోజుల పాటు ఢిల్లీలో మకాం

హైదరాబాద్,ఫిబ్రవరి1(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం ఆయన ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, 3 వ తేదీతో ప్రచారం ముగుస్తోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తరపున ప్రచారంలో పాల్గొనేందుకు సిఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లనున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు. ఢిల్లీలో కూడా కాంగ్రెస్ కర్ణాటక, తెలంగాణ తరహాలోనే గ్యారంటీలతో కూడిన హామీలు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే గెలుపే లక్ష్యంగా తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలపై అక్కడి ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి వివరించనున్నారు. మరోవైపు ఎపి నుంచి సిఎం చంద్రబాబు నాయుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం తరపున ఢిల్లీలో ప్రచారానికి సిద్ధమయినట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో తెలుగు రాజకీయ నేతలు ప్రచారం కీలకంగా మారనుంది.

## కేబినేట్ మంత్రుల జీతాల కోసం రూ.1,024.30 కోట్లు

### బడ్జెట్‌లో కేటాయింపులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(సాక్ష్యం): కేంద్ర మంత్రులు, క్యాబినెట్ సెక్రటేరియట్, ప్రధానమంత్రి కార్యాలయం ఖర్చులు, ఆతిథ్యం, వినోదాల కోసం కేంద్ర బ్జడెట్‌లో రూ.1,024.30 కోట్లు కేటాయించారు. 2024-25 బడ్జెట్‌లో కేటాయించిన రూ.1,021.83 కోట్ల కంటే ఇది కొంచెం ఎక్కువే. రాబోయే ఆర్థిక సంవత్సరంలో కేంద్ర మంత్రుల ఖర్చుల కోసం రూ.619.04 కోట్లు కేటాయించారు. 2024-25లో ఇది రూ.540.95 కోట్లుగా ఉంది. క్యాబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, మాజీ ప్రధానుల జీతాలు, ఇతర భత్యాలు, ప్రయాణ ఖర్చులు, వీవీఐపీల కోసం ప్రత్యేక విమాన ప్రయాణాలు వంటి ఖర్చుల కోసం ఈ నిధులు వినియోగిస్తారు. ఇూగా, జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు 2024-25లో రూ.270.08 కోట్లు కేటాయించగా, ఈసారి రూ.182.75 కోట్లకు కుదించారు. ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయానికి, జాతీయ పరిశోధనా ఫౌండేషన్ పరిపాలనా ఖర్చులకు రూ.70.12 కోట్లు కేటాయించారు. 2024-25లో రూ.65.72 కోట్లు వినియోగించారు. మరోవైపు క్యాబినెట్ సెక్రటేరియట్‌కు రూ.75.68 కోట్లు (2024-25లో రూ.73.98 కోట్లు), ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) పరిపాలనా ఖర్చులకు రూ.70.91 కోట్లు (2024-25లో రూ. 65.30 కోట్లు) కేటాయించారు. 2024-25లో మాదిరిగానే ఆతిథ్యం, వినోద ఖర్చుల కోసం ప్రస్తుత బ్జడెట్‌లో కూడా రూ.4 కోట్లుగా పేర్కొన్నారు. అలాగే మాజీ గవర్నర్లకు సెక్రటేరియట్ సహాయం చెల్లింపుల కోసం గతంలో మాదిరిగానే రూ.1.80 కోట్లు కేటాయించారు.

## ఆప్‌ను ఈ ఎన్నికల్లో ఊడ్చి పారేయండి

### బిజెపికి అవకాశం ఇస్తే అందలం ఎక్కిస్తాం
### ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(సాక్ష్యం): దేశ రాజధాని నగరం దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ వ్యతిరేక వేవ్ నడుస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఎన్నికల్లో దిల్లీ ప్రజలు ఆ పార్టీని చీపురుతో ఊడ్చేసి తరుముతారని జోస్యంచెప్పారు. శనివారం ఆయన ముస్తాఫాబాద్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడు ఆ పార్టీ పాలన నుంచి దిల్లీని విముక్తి చేయాల్సిన సమయం వచ్చింది. మద్యం మాఫియా నుంచి విముక్తి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. నిజాయితీ లేని వ్యక్తుల్ని తరిమికొట్టాల్సిన సమయమిది. ఈసారి మోదీకి ఒక ఛాన్స్ ఇవ్వండి. ఈ ఐదేళ్లలో ప్రపంచంలోనే ఉత్తమ రాజధాని నగరంగా దిల్లీని తీర్చిదిద్దుతాం' అన్నారు. 'ఆప్ పదేళ్లుగా అధికారంలో ఉంది. దిల్లీలో 3జీ (మోసపూరిత ప్రభుత్వం, చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించే ప్రభుత్వం, అవినీతి ప్రభుత్వం) నడుస్తోంది. యమునా నదిలో నీటిని హరియాణా ప్రభుత్వం విషతుల్యం చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ జీ.. హరియాణా ప్రభుత్వం విషం కలపలేదు.. మీరే కాలుష్యాన్ని వ్యాప్తి చేసి యమునను విషపూరితం చేశారు. ఆ నదిని శుభ్రం చేస్తామని, ఛట్ పూజను ఘనంగా నిర్వహిస్తామని, యమునా నదిలో స్నానం చేస్తానని గతంలో చెప్పారు. కానీ, నేటికీ అలా జరగలేదు. దిల్లీ ప్రజల డబ్బుతో రూ.కోట్ల విలువ చేసే ఇల్లు నిర్మించుకోవడమే కాదు.. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారు. దిల్లీని డంపింగ్ యార్డులా మార్చేశారు. వర్షాలు వస్తే.. దిల్లీ ఓ మురికినీటి సరస్సుగా మారుతోంది. దీంతో వ్యాధులు ప్రబలుతున్నాయి అని దుయ్యబట్టారు.

## ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

### మద్దతు ధర కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి : నిరంజన్‌రెడ్డి

జోగులాంబ గద్వాల,ఫిబ్రవరి1(సాక్ష్యం): కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కనీసం పంటలక మద్దతు ధర కూడా లభించడం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివారం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు. రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, బీఆర్ఎస్ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు హనుమంతు నాయుడు, కురువ పల్లయ్య, తదితరులు ఉన్నారు.



## న్యాయం కోసం ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి ధర్నా

పెద్దపల్లి,ఫిబ్రవరి1(సాక్ష్యం): ప్రియుడి ఇంటి ముందు న్యాయం కోసం ప్రియురాలు ధర్నాకు దిగిన సంఘటన శనివారం ధర్మారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మేడారంకు చెందిన ఆవుల శిరీష, బొట్ల వనపర్తి గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్‌తో నాలుగు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. తరువాత వారి పరిచయం ప్రేమ గా మారింది. కొన్ని రోజులు కలిసి మెలిసి తిరిగారు. అంతే కాకుండా మూడు సంవత్సరాల నుండి శిరీష వెంకటేష్ ఇంట్లోనే ఉంటుంది. వీరికి రెండేళ్ల పాప కూడా ఉంది. నాలుగు సంవత్సరాల నుండి పెళ్లి చేసుకుంటానని మభ్యపెడుతూ వచ్చాడని శిరీష వాపోయింది. పెళ్లి మాట తీయగానే మాట మారుస్తున్నాడని, అంతే కాకుండా తనను ఇంట్లో నుంచి గెంటి వేశాడని ఆరోపించింది. తనతో ఎలాంటి సంబంధం లేదని బుకాయిస్తున్నాడంటూ విలపించింది. ఈ బాధలన్నీ భరించలేక ధర్నాకు దిగినట్లు తెలిపింది. బాధితురాలికి మహిళా సంఘాలు కూడా మద్దతుగా నిలిచాయి. కాగా పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయింది.

# ప్రతీ బడ్జెట్‌లో నిర్మలదీ ప్రత్యేకతే

### మధుబని డిజైన్ సారీలో ఆకట్టుకున్న ఆర్థికమంత్రి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(సాక్ష్యం): బడ్జెట్ ప్రవేశ పెట్టడంలో నిర్మలమ్మ ప్రత్యేకతే వేరు. నిర్మలమ్మ ఈ సారి ఎలాంటి చీర ధరించి బడ్జెట్ సమర్పిస్తారో అని ఆసక్తిగా ఎదురుచూస్తారు. వరసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టి ఇది వరకూ మరే ఆర్థిక మంత్రికి లేని రికార్డును ఖాతాలో వేసుకున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. మరో విషయంలోనూ తన ప్రత్యేకతను కొనసాగిస్తున్నారు. బడ్జెట్ సమర్పించిన ప్రతిసారీ భారతీయ సంప్రదాయ ఔన్నత్యం ప్రతిబింబించేలా సంప్రదాయ చేనేత చీరలు ధరించి అందరినీ కట్టిపడేస్తున్నారు. ఈసారి కూడా ఒక మధుబని అనే అరుదైన కళను చీర ద్వారా దేశ ప్రజలకు పరిచయం చేశారు. దీంతో ఈ చీరను గిఫ్ట్‌గా ఇచ్చిన దులారీ దేవీ పేరు కూడా ఇప్పుడు మార్మోగిపోతోంది.. ఎప్పట్లానే ప్రత్యేకమైన చేనేత చీర ధరించి ఫిబ్రవరి 1న 2025-26 సాధారణ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు నిర్మలమ్మ. బడ్జెట్ లోని అంశాలతో పాటు వస్త్రధారణ కూడా దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సాంప్రదాయ పసిడి అంచు గల క్రీమ్ కలర్ చేనేత చీర, ఎరుపు రంగు బ్లౌజ్ ధరించి ఆకర్షించారు. చీరపైన ఉన్న మధుబని డిజైన్ అందరినీ కట్టిపడేసింది. 2021 పద్మశ్రీ అవార్డు గ్రహీత దులారీ దేవి బహూకరించిన చీరను ధరించి మధుబని కళ ప్రాశస్త్యం దేశ ప్రజలకు చాటిచెప్పారు. మధుబని కళ అంటే ఏమిటా అని ఫ్యాషన్ ప్రియులు ఇప్పుడు తెగ వెతికేస్తున్నారు. భారతీయ చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. బీహార్‌లోని మిథిలా నగరానికి చెందిన మరుగునపడిన అరుదైన చేనేత కళల్లో మధుబని కళ ఒకటి. ఈ సాంప్రదాయ జానపద కళలో అందంగా, సున్నిత దారాలు, ఆకర్షణీయమైన రంగులతో చీరపై పూలు, ప్రకృతి, పురాణాలు, రేఖాగణిత డిజైన్లు రూపొందిస్తారు. ఓ సందర్భంలో మధుబని కళలో నైపుణ్యానికి గుర్తుగా 2021లో పద్మశ్రీ అవార్డు అందుకున్న దులారీ దేవిని మిథిలాలో కలుసుకున్నారు నిర్మలమ్మ. అప్పుడామె ఆర్థిక మంత్రికి మధుబని చీరను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఆమె కోరిక మేరకు 2025-26 బ్జడెట్ సమర్పించేటప్పుడు అందమైన మధుబని మోటిఫ్ బోర్డర్ చీరను ధరించినట్లు తెలుస్తోంది.



# ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని రేవంత్

### అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు మన సిఎం
### రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

హైదరాబాద్,ఫిబ్రవరి1(సాక్ష్యం): రాష్ట్రంలో ట్విట్టర్‌కు టిక్‌టాక్‌కు తేడా తెలియని వాడు, పాలన చెయ్యమంటే ఫాల్తూ మాటలు, పాగల్ మాటలు మాట్లాడుతూ, అచ్చోసిన ఆంబోతులా ఊరేగేవాడు ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజల దురదృష్టమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవనలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారిక ట్విట్టర్ హ్యాండిల్‌లో పోస్ట్ పెట్టి తెలంగాణ ప్రజల చేత తన్నించుకొన్నడని, మీరు పెట్టిన సర్వేలోనే ఓట్లు పడేసరికి రేవంత్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందన్నారు. నిన్న షాద్ నగర్ మీటింగ్‌లో ఫ్రస్టేషన్ తో ఊగి పోతూ ఎప్పటిలాగే ఆ కంపునోరుతో అవే అబద్దాలు అవే సంస్కారం లేని మాటలు అదే బూతులు మాట్లాడిండని ఆయన మండిపడ్డారు. అందుకే నిన్న ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి గా కాకుండా బూతుల రేవంత్ రెడ్డి అంటున్నారని ఆయన విమర్శించారు. నేను మాట తప్పే, మడమ తిప్పే రకం కాదు అన్నవు రేవంత్ రెడ్డి? మరి రుణమాఫీ నేను రాగానే డిసెంబర్ 9 నాడే చేస్తా అన్నదేవడు ? తర్వాత తెలంగాణ లో ఉన్న దేవుళ్ళందరి మీద ఒట్టు పెట్టి ఆగస్టు 15 లోపు చేస్తా అన్నదెవరు? తర్వాత మళ్ళీ దసరా లోపు అన్నదెవరు? రేవంత్ రెడ్డి పూర్తీ అయ్యిందా? రుణమాఫీ నేటికి 4 విడుతలుగా వేసినా కూడా మీ లెక్కల ప్రకారం ఇంకా 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. మా లెక్కల ప్రకారం ఇంకా 30 లక్షల మందికి కాలేదు. ఇది మాట తప్పుడు కాదా ? అని రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు ప్రశాంత్ రెడ్డి. అందుకే నిన్ను ప్రజలు ఏనుముల రేవంత్ రెడ్డి కాదు కోతల రేవంత్ రెడ్డి అంటున్నారని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.

అంతేకాకుండా..'నీ నోటితోనే అన్నవు కేసీఆర్ రెండు పర్యాయాలు కలిపి 29000 కోట్ల రుణ మాఫీ చేసిండు అని మీరే ఒప్పుకున్నారు.. మేము 21000 కోట్లు చేసినం అని కూడా మీరే చెప్పుకున్నరు. మీకంటే కేసీఆర్ 8000 కోట్లు ఎక్కువ చేసినట్టే కదా అని అన్నారు. అదీ మేము డబ్బులు రెడీ చేసి 2 రోజుల్లో ఇస్తామని మా హరీష్ రావు పాలకుర్తి సభలో చెప్పగానే ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి మేమివ్వబోయే రైతు బంధును ఆపి నువ్వు రాగానే అవే డబ్బులతో పాత 10,000 ఇచ్చి చేతులు దులుపుకున్నదెవరు? తర్వాత వానాకాలం పంటకు ఎగ్గొట్టి, తర్వాత యాసంగి పంటకు సంక్రాంతి కి ఇస్తానన్నదెవరు ?ఇచ్చినావ రేవంత్ రెడ్డి ? తర్వాత మాట మార్చి జనవరి 26 న టిక్.టిక్ అన్నదెవరు వినిపించిందా టిక్ టిక్ ? ఇప్పుడు మళ్లీ 31 అంటున్నదెవరు..ఇది మాట తప్పుడు కాదా అని వేముల ప్రశాంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.




## తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

### బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా
### నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్

హైదరాబాద్,ఫిబ్రవరి1(సాక్ష్యం): తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.




## మూడున్నర కోట్లతో పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని అభివృద్ధి చేశా

### రానున్న రోజుల్లో ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతా : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సిద్ధిపేట,ఫిబ్రవరి1(సాక్ష్యం): పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న పుల్లూరు బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింప జేశామన్నారు. 10 లక్షల రూపాయలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించినట్లు వివరించారు. బండపై మంచినీటి సమస్యను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంకును నిర్మాణం చేశాం. 50 లక్షల రూపాయలతో బండపై కల్యాణ మండపం, సుమారు 20 లక్షల రూపాయలతో సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని వివరించారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం జలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పి ఆచరణలో చేసి చూపించామన్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

వికారాబాద్,ఫిబ్రవరి1(సాక్ష్యం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు

### త్రివేణి సంగంలో పుణ్యస్నానాలు

ప్రయాగ్‌రాజ్ ,ఫిబ్రవరి1(సాక్ష్యం): ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభమేళాకు 77 దేశాల దౌత్యవేత్తలు హాజరై త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు.

రష్యా, ఉక్రెయిన్, అమెరికా, జపాన్, జర్మనీ, నెదర్లాండ్ , కామెరూన్, కెనడా, స్విట్జర్లాండ్, స్వీడన్, పోలాండ్, బొలీవియా, తదితర 77 దేశాల దౌత్యవేత్తలు తొలిసారి ఇక్కడికి వచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కుంభమేళాను సందర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆయనకు స్వాగతం పలికారు. లిథువేనియా రాయబారి దయానా మికెవిసీన్ మాట్లాడుతూ తనకు భారత్‌తో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని అన్నారు. అయితే కుంభమేళాలకు వెళ్లే అవకాశం ఎప్పుడూ రాలేదని , ఇప్పుడు ఈ పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ రాయబారి మాట్లాడుతూ కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. దక్షిణాఫ్రికా హైకమిషనర్ అనిల్ సూక్లాల్ మాట్లాడుతూ కుంభమేళాలో తాము పాల్గొనడానికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అనుమతిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది తనకు జీవితాంతం గుర్తుండి పోతుందని ఆనందం వ్యక్తం చేశారు. కేవలం హిందువులే కాకుండా ప్రపంచ దేశాల ప్రజలు ఇందులో పాల్గొనడం భారత సంస్కృతి గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. తొక్కిసలాట సంఘటనతో అప్రమత్తమైన యోగి సర్కారు , భక్తుల రద్దీ క్రమబద్ధీకరణకు పలు చర్యలు చేపట్టింది. కుంభ్ ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది. వీవీఐపీ, స్పెషల్ పాస్‌లను కూడా రద్దు చేస్తున్నట్టు ఆదేశాలు జారీ చేసింది.



## బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

### ఎన్‌డిఏ భాగస్వామ్య రాష్ట్రాలకే ప్రాధాన్యం
### మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఫిబ్రవరి1(సాక్ష్యం): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీయే భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉన్నప్పటికీ ఆమేరకు కూడా నిధులు కేటాయించలేదని అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్రం నుంచి పన్నులు రూపంలో రూ.26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయి. గతంలో కంటే 12 శాతం మేర పెరిగినా రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారు. భాజపాకు 8 మంది ఎంపీలను ఇచ్చినా తెలంగాణ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. బిహార్, దిల్లీ, ఏపీ, గుజరాత్ లకు ప్రాధాన్యత ఇవ్వడం కక్ష సాధింపు కాదా? సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోదీ సహా కేంద్ర మంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారు. మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ.17,212 కోట్లు కేటాయించాలని కోరినా రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతోన్న హైదరాబాద్, శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా బ్జడెట్‌లో కేటాయింపులు చేయకుండా అన్యాయం చేశారు' అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి గుండు సున్నా

**బడ్జెట్లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం తీవ్ర అన్యాయం**

**ఎన్నికలుంటేనే ప్రజలు గుర్తుకొస్తారా..?**

**ఎన్నికలు ఉన్నాయనే బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అధిక ప్రాధాన్యం**

**ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు సాధించిన ఘనకార్యం ఇదా..?**

**తెలంగాణ ప్రయోజనాలకు విలువ లేదా ?**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్, ఫిబ్రవరి 01,( సాక్ష్యం) :
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం



పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్య మిచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరితో వికసిత్ భారత్ సాధ్యమవుతుందా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోకపోవడం కేంద్ర ప్రభుత్వా ధమన నీతి బయటపడుతుందన్నారు. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? ఈ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని నిలదీశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు ఉండి రాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. వారంతా పూర్తిగా వైఫల్యం చెందారని, తెలంగాణకు ఒక్కటంటే ఒక్క పెద్ద ప్రాజెక్టును కూడా సాధించలేకపోవడం వారి అసమర్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని ఆరోపించారు.

రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా బడ్జెట్లో వాటి ప్రస్తావనే లేదన్నారు. కరీంనగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు సాధించలేకపోయారని విమర్శించారు.. ప్రసాద్ స్కీమ్ లో వేములవాడ పుణ్యక్షేత్రానికి చోటు దక్కకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలప కూడా ఏ ఒక్క దానికి చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ఇది కేంద్ర మంత్రి సమర్థత అని ఆరోపించారు. త్వరలో ఎన్నికలు జరిగే బిహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారని, ఎన్నిక లుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదన్నారు. పదేళ్లుగా మోడీ పేద, మధ్యతరగతి ప్రజలను నిర్లక్ష్యం చేశారని రాజేందర్ రావు విమర్శించారు. ప్రజలంతా కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తున్నారని పేర్కొన్నారు.

## అంజన్న సేవలో రాష్ట్ర డిజిపి జితేందర్

మల్యాల ఫిబ్రవరి 1 (సాక్ష్యం)
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు డిజిపికి ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన ఈవో డి.కృష్ణప్రసాద్ శాలువాతో సత్కరించారు,ఆలయ అర్చకులు స్వామివారి



చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేసి వేదోక్త మంత్రాలతో ఆశీర్వదించారు. కొండగట్టుకు విచ్చేసిన డిజిపి జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. అనంతరం సాయిదబలగాలచే గౌరవ వందనం స్వీకరించారు. డీజీపీ జిల్లా యొక్క స్థితిగతులు,శాంతిభద్రతల గురించి జిల్లా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,డిఎస్పీ రఘు చందర్, ఆర్ ఐ కిరణ్ కుమార్,సి.ఐ రవి,ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్,ఎస్.ఐలు నరేష్,సతీష్ ,రవికుమార్ ఆలయ అధికారులు అర్చకులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఫిబ్రవరి 4న విద్య కమిషన్ ప్రజా అభిప్రాయ సేకరణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 01, సాక్ష్యం:
ఫిబ్రవరి 4న మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చే రాష్ట్ర నూతన విద్య పాలసీ రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు , విద్యా నిపుణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్ కు తెలియజేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

### ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి.

### ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ.

### ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.

ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 01(సాక్ష్యం)
శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం




కల్పించాలని అన్నారు.
ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 09 మండలాల పరిధిలో 625 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలి..


### ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ..

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 01)
శాసన మండలి ఎన్నికలు సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదు నుండి గ్రాడ్యుయేట్ ,టీచర్స్ ,ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. శాసనమండలి ఎన్నికలకు




సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి



27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.
అనంతరం అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 23 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1949 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దీనిలో పురుషులు1038 మరియు మహిళలు 911 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ తుది జాబితా అనంతరం ఉపాధ్యాయ ఓటర్ నమోదు దరఖాస్తులు 108 ఉన్నాయని, అందులో 47 ఆమోదించబడినవని, 27 దరఖాస్తులు తిరస్కరించబడిన అని తెలిపారు. అధికారుల వద్ద 34 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, సి పి ఓ సంజీవరావు, ఎన్నికల సూపర్డెంట్ ధార ప్రసాద్ ,తదితరులు ,పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుక

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,(ఫిబ్రవరి 01)
మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షులు డాక్టర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మణుగూరు పద్మశాలి భవనంలో మార్కండేయ చిత్రపటానికి పూల మాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



మార్కండేయ వంశంలో జన్మించడం పద్మశాలీల అదృష్టమని ఇలాంటి వంశంలో పుట్టినందుకు మనం ఎంతో గర్వంగా అదృష్టంగా భావించాలన్నారు. పద్మశాలీల ఐక్యత, వంశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మహేశ్వ రపు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్ర నాగరాజు ,ఉపాధ్యక్షులు అందే వెంకటేశ్వర్లు, కొరివి బసవయ్య, వెనకాల వెంకన్న, జాగరపు కనకయ్య, సిరిపురం కోటేశ్వరరావు, తాడి సత్యనారాయణ ,కొరివి రంగయ్య, తదితరులు , పాల్గొన్నారు.

## జె ఆర్ సి, వై ఆర్ సి సేవలు విస్తృతం చేయాలి

### -రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా

మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం ఫిబ్రవరి 1 -
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అనుబంధంగా పనిచేస్తున్న జూనియర్ రెడ్ క్రాస్, యూత్ రెడ్ క్రాస్ సేవలను మరింతగా విస్తృతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ , విశ్రాంత ఐ ఎ ఎస్ అధికారి అజయ్ మిశ్రా పిలుపు నిచ్చారు. హైద్రాబాద్ లోని రాష్ట్ర రెడ్ క్రాస్ కార్యాలయంలో రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, సెక్రటరీ జనరల్ ఆచార్య బి.శ్రీరాములు లను మహబూబ్ నగర్ జిల్లా రెడ్ జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్, యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త సి. బాబుల్ రెడ్డి, రెడ్ క్రాస్ మేనేజర్ నరసింహా లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహుకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ జూనియర్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ కార్యకలాపాలు వేగవంతం చేయాలని సూచించారు. జాతీయ యువజన దినోత్సవం, ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ,ప్రపంచ రక్త దాతల దినోత్సవం లాంటి కార్యక్రమాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో జె ఆర్ సి, వై ఆర్ సి సభ్యత్వాలను నమోదు చేయడంతో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం పరిశుభ్రత, మొక్కల పెంపకం , పర్యావరణ పరిరక్షణ , రక్త దానం పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు లు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సెక్రటరీ జనరల్ ఆచార్య బి.శ్రీరాములు మాట్లాడుతూ పాఠశాల,కళాశాల స్థాయిలో చురుకుగా పనిచేసే జె ఆర్ సి, వై ఆర్ సి వాలి%శీ%టర్ల కు తగిన సహకారం, ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. విరివిగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మార్గదర్శనం లో జె ఆర్ సి, వై ఆర్ సి పక్షాన అనేక కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు అశ్విని చంద్ర శేఖర్, బాబుల్ రెడ్డి , నర సింహా లు వివరించారు. జె ఆర్ సి, వై ఆర్ సి సౌత్ ఇండియా స్థాయి సదస్సు మహబూబ్ నగర్ లో నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా అజయ్ మిశ్రాను కోరారు.
ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి, శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర జె ఆర్ సి, వై ఆర్ సి కన్వీనర్ రమేష్ కుమార్, వర్మ, లలిత, జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలు అశ్విని చంద్రశేఖర్, బాబుల్ రెడ్డి, మేనేజర్ నర సింహా తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులతో కారు కడిగించిన టీచర్

విచారణ చేపట్టిన అధికారులు.. తల్లిదండ్రుల ఆగ్రహం

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): ముగ్గురు విద్యార్థులతో ఓ ఉపాధ్యాయురాలు తన కారును కడిగించిన సంఘటన రాజమండ్రి జిల్లా రంగంపేట మండలంలోని వెంకటాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ విషయం తెలిసిన విద్యాశాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. పైగా స్థానిక ప్రభుత్వ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించారు. ఈ సంఘటన గురించి విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ పాఠశాలలు.. విద్యార్థుల భద్రతకే ప్రాధాన్యతనిచ్చే స్థలాలుగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాల ప్రకారం ఉపాధ్యాయులైనా సరే, విద్యార్థుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పని చేయించే ఏ విధానమైనా కూడా విద్యార్థుల విషయంలో అనుకూలంగా ఉండాలన్నారు. ఒకవేళ విద్యార్థులపై పని ఒత్తిడి తీసుకొస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోవైపు ఈ సంఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా, బుద్ధులు చెప్పాల్సిన టీచర్లు, ఇలా విద్యార్థులతో పనులు చేయించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పనులు చేయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో పిల్లల సంరక్షణ బాధ్యత ఎలా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బాలకార్మిక చట్టం ప్రకారం, 14 సంవత్సరాల వయస్సులోపు చిన్న పిల్లలు పనుల్లో పాల్గొనడం నిషేధించబడింది. ఇది విద్యార్థులను అనవసరంగా పనిలో బలవంతం చేయడాన్ని అరికట్టడానికి రూపొందించబడింది. 14 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థులందరూ పాఠశాలలో చదువు, ఆటలు ఇతర సంబంధిత కార్యకలాపాలలో పాల్గొనాలని తెలుపుతుంది. ఈ చట్టం ప్రకారం విద్యార్థులను ప్రైవేట్ లేదా ప్రభుత్వ రంగంలో అనవసరమైన పనుల్లో బలవంతంగా పనిచేయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు.

## వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్‌కమ్ ట్యాక్స్
బడ్జెట్‌పై చంద్రబాబు హర్షం

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

## సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయానికి ఆమోదం
కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1(సాక్ష్యం): సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ఇది అని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్ పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. సవరించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంను ఆమోదిస్తూ బడ్జెట్ లో ప్రస్తావన ఉందని తెలిపారు. సవరించిన అంచనా రూ.35,400 కోట్లలో ఇంకా రూ.12 వేల కోట్లు ఏపీకి ఇస్తామని స్పష్టం చేసిందని చెప్పారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించిందన్నారు. ఉద్యోగ వర్గాలకు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని... ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షలు ఆదాయం ఉంటే రూ. 2 లక్షల వరకు ఆదాయపు పన్ను కట్టే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేకుండా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. బ్యాటరీలు భారత్‌లోనే తయారుచేసేలా ప్రోత్సాహకాలు ఇచ్చిందని... తద్వారా దిగుమతి భారం తగ్గుతుందన్నారు. ఇంకా అనేక రంగాలకు ప్రాధాన్యత దక్కిందన్నారు. హెవీ ఇండస్ట్రీస్‌కు రూ. 7,300 కోట్లు బ్జడెట్ కేటాయింపులు జరిగాయని... ఇది గతం కంటే 57శాతం ఎక్కువన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ఎలెక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందన్నారు. ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.8,400 వేల కోట్లు, బడ్జెట్ లో మరో రూ. 3 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు.

## మోదీ మార్క్ వికసిత భారత్ బడ్జెట్

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): ఇది వికసిత భారత్ మోడీ 3.0 సమర్పించిన 50 .65 లక్షల కోట్ల బడ్జెట్ అని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ అన్నారు. దేశ సమ్మిళిత అభివృద్ధిని నిర్దేశిరచే మోడీ మార్క్ పేద, మహిళ మధ్య తరగతి బడ్జెట్ అని తెలిపారు. వ్యక్తిగత ఆదాయం పన్ను 12 లక్షల వరకు మినహాయింపు, ఉద్యోగులకు 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలుపుకొని 12.75 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. రెండు స్వయం నివాస గృహాల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. 36 రకాల లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌పైన డ్యూటీ మినహాయింపు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు. మధ్యతరగతి వర్గాల వస్తు, సేవల వినియోగం వృద్ధి రేటు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ బ్జడెట్ అంత్యోదయ స్ఫూర్తితో రూపొందించిన వికసిత భారత్ బ్జడెట్ అని చెప్పుకొచ్చారు. అతి ఎక్కువసార్లు వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తిగా నిర్మల సీతారామన్ రికార్డ్ సృష్టించారన్నారు. రూ.10.18 లక్షల కోట్ల మూలధన వ్యయంతో ఉత్పాదక ఆస్తుల కల్పనకు ఊతం ఇస్తుందన్నారు. గ్రామాలకు కుళాయిలు ద్వారా సురక్షిత త్రాగు నీరు కోసం జల్ జీవన్ మిషన్ 2028 వరకు పొడిగింపు ఆహ్వానించ తగ్గ అంశమన్నారు. అమరావతి కోసం రూ.15 వేల కోట్లు / పోలవరం నిర్మాణం కోసం రూ.12,157 కోట్లు గత బ్జడెట్‌లో ప్రకటించిన నిధులు - ఖర్చు ఆధారితంగా ఈ సంవత్సరం విడుదల జరుగుతాయని తెలిపారు. ఈ బడ్జెట్లో రూ.5 ,936 కోట్లు కేటాయించడంపైన ప్రధాన మంత్రి మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజధానిలో 50 కిపైగా వివిధ కేంద్ర సంస్థల నిర్మాణం ఈ సంవత్సరంలో ప్రారంభం అవుతాయని లంకా దినకర్ పేర్కొన్నారు.

# దేశాభివృద్ధి ప్రోత్సహించేలా బడ్జెట్ : సీఐఐ చైర్మన్ డీవీ రవీంద్రనాథ్

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): కేంద్ర బడ్జెట్ 2025పై కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ స్పందించింది. బడ్జెట్‌లో చాలా అంశాలు దేశానికి ప్రోత్సాహకంగా ఉందని సీఐఐ చైర్మన్ డీవీ రవీంద్రనాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ న్యూ ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు మిడిల్ క్లాస్‌కు ఉపయోగపడుతుందని.. ఇది పెద్ద విప్లవమే అని చెప్పాలన్నారు. 12 లక్షల వరకూ ఇన్‌కమ్‌ట్యాక్స్ లేకపోవడం చాలా మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. టీడీఎస్ సీనియర్ సిటిజన్స్‌కు 2.5 నుంచి 6లక్షలకు పెంచారని డీవీ రవీంద్రనాథ్ తెలిపారు. బడ్జెట్ వ్యవసాయ రంగానికి గొప్ప ఊతం ఇచ్చేలా ఉందని సీఐఐ మాజీ చైర్మన్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గ్రామాల్లో మహిళలకు ఉపాధి కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భర్‌గా మారేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయిల్ సీడ్స్‌ను ప్రోత్సహించేలా చర్యలు ఉన్నాయన్నారు. బిహార్‌లో మఖానా బోర్డు పెట్టాలని నిర్ణయించారని అది మంచి పరిణామమని తెలిపారు. కాటన్ విషయంలో ఇంపోర్టులు తగ్గించి లోకల్‌గా హైఈల్డింగ్ వెరైటీలు తేవాలని మేజర్ ఫండింగ్ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల ఎక్సపోర్టుకు ఐదేళ్ల మిషన్ ఇచ్చారని తెలిపారు. ఈ రంగంలో 60 వేల కోట్ల వరకూ ఎక్స్‌పోర్టు రీచ్ అయ్యే వరకూ ఎంకరేజ్ చేస్తామన్నారని చెప్పారు. కిషాన్ క్రెడిట్ కార్డులకు 3 లక్షల నుంచి 5 లక్షలు వరకూ పెంచారన్నారు. యూరియా దిగుమతిని తగ్గించి ఇక్కడే ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 10 లక్షల వెరైటీలతో జీన్ బ్యాంకు ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. ఇది బయోటెక్నాలజీకి సంభందించి మంచి నిర్ణయమని లక్ష్మీ ప్రసాద్ వెల్లడించారు. ఎంఎస్ఎంఈ లో రెండు అంశాలను ప్రధానంగా కవర్ చేశారని మాజీ సీఐఐ చైర్మన్ డి.రామకృష్ణ అన్నారు. స్టార్టప్‌కు క్రెడిట్ గ్యారెంటీ స్కీం, లోన్స్ విషయంలో సానుకూలంగా ఉన్నారన్నారు. ఫుట్ వేర్, టాయిస్, ఫుడ్ వంటివి అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో తెస్తామనడం మంచిదే అని చెప్పారు. ఏఐని అగ్రికల్చర్, హెల్త్‌లలో ఎలా అప్లై చేయాలని అనే ప్లాన్ ఉన్నట్లు చెప్పారన్నారు. అయితే ఈ సారి బడ్జెట్ మొత్తంగా కాస్తా డిసప్పాయింట్‌మెంట్ ఉందన్నారు. 40 శాతం యువతకు ఉద్యోగాలు లేవని.. వారికి స్కిల్ పెంచి మెయిన్ స్ట్రీంలోకి తేవాలి అనేది ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్టులు పెంచడంతో పాటు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైనా మాట్లాడడం మంచిదే అని రామకృష్ణ పేర్కొన్నారు.

## ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఏబీ

రెండేళ్లపాటు పదవిలో కొనసాగేలా ఉత్తర్వులు

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏ.బీ. వెంకటేశ్వరరావును ప్రభుత్వం నియమించింది. రెండేళ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అందుకు సంబంధించిన ఉత్తర్వులను హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ శనివారం జారీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం.. ఏబీ వెంకటేశ్వరరావుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది. అందులో భాగంగా ఆయనను రెండుసార్లు సస్పెండ్ చేసింది. ఒకసారి ఆయన న్యాయస్థానంకు వెళ్లి.. ఊరట పొందారు. మరో సారి సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్లి ఊరట పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. చివరకు రిటైర్మంట్ సమయంలో ఆయనకు పోస్టింగ్ సైతం ఇవ్వలేదు. దీంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ క్రమంలో రిటైర్మంట్ అయ్యే ఒక్క రోజు ముందు ఆయన పోస్టింగ్ పొందారు. ఆ మరునాడు ఆయన రిటైర్ అయ్యారు. అయితే సస్పెన్షన్ సమయంలో రావాల్సిన బకాయిలను సైతం ఏబీ వెంకటేశ్వరరావుకు విడుదల చేయాలంటూ ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు సైతం జారీ చేసింది. తాజాగా ఆయన్ని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషణ్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. 2014-2019 టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావు ఇంటిలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. 2019 జూన్‌లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అనంతరం ఏబీవీని ఆ పోస్టింగ్ నుంచి తప్పించింది. ఆ తర్వాత ఆయన ఏరోస్టాట్, యూఏవీ భద్రత పరికరాల కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడ్డారంటూ సదరు ప్రభుత్వం ఆరోపించింది. ఆ క్రమంలో 2020, ఫిబ్రవరిలో ఆయన్ని సస్పెండ్ చేసింది. దీంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. తాను ఎలాంటి అక్రమాలు చేయలేదని కోర్టుకు వివరించారు. 2022లో ఆయనపై కోర్టు సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆదేశించింది. దీంతో ఆయన్ని ప్రింటింగ్ ప్రెస్ కమిషనర్‌గా నియమించిందీ నాటి వైసీపీ ప్రభుత్వం. మళ్లీ 2022 జూన్



28న రెండోసారి ఆయన్ని సస్పెండ్ చేసింది. సస్పెన్షన్‌ను ఆయన సవాలు చేస్తూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. అక్కడ సైతం ఆయన సస్పెన్షన్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆయన పదవీ విరమణకు ఒక రోజు ముందు ఏబీ వెంకటేశ్వరరావుకు జగన్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. దీంతో బాధ్యతలు చేపట్టిన కొద్ది గంటలోనే ఆయన రిటైర్ అయ్యారు.

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

సమున్నత లక్ష్యం దిశగా బడ్జెట్ కేటాయింపులు
ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి



పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ అవసరాలకంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించిందన్నారు. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని గుర్తు చేశారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట కలిగించే అంశమన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయన్నారు. పీఎం ధన్ ధాన్య యోజన పథకం ద్వారా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, రుణ సదుపాయాల ద్వారా రైతులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగించారని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఎ÷-లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందని తెలిపారు.

# తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

4న రథసప్తమి వేడుకలు.. 4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు

తిరుమల,ఫిబ్రవరి1(సాక్ష్యం): తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.



కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

## టీడీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోంది

వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు

గుంటూరు,ఫిబ్రవరి1(సాక్ష్యం): టీడీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. టీడీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని.. పార్టీ ఫిరాయింపులను టీడీపీ నాయకులు ప్రోత్సహిస్తున్నారన్నారని మండిపడ్డారు. గుంటూరులో అంబటి మీడియాతో మాట్లాడారు. 'కేవలం 11 స్థానాలు గెలిచిన కూటమి ఎలా స్థాయి సంగం ఎన్నికల్లో పోటీ చేస్తుంది. ఇప్పటికే నలుగురికి పచ్చ కండువాలు వేసేశారని.. టీడీపీ పెట్టిన క్యాంప్‌లో ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్‌లు ఉన్నారు. మేము కోడి పిల్లలను కాపాడుకున్నట్లు మా కార్పొరేటర్లను కాపాడుకుంటున్నాం. టీడీపీ వాళ్లు మా కార్పొరేటర్లను గద్దలు తన్నుకుపోయినట్టుగా తన్నుకుపోతున్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చేస్తున్న పనులు.. చంద్రబాబు గమనించాలి. పెమ్మసానికి ప్రజాస్వామ్య విలువలు చంద్రబాబు నేర్పించాలి. పెమ్మసాని నిజాయితీగా సంపాదించిన రూ.5 వేల కోట్ల సొమ్ముతో అప్రజాస్వామికంగా కార్పొరేటర్లను కొంటున్నారు.' అని అంబటి ఆరోపించారు. కక్కిన కూడుకు ఆశపడే స్థాయికి



టీడీపీ నేతలు దిగజారిపోయారు. ఎత్తుగడలు వేరు.. విలువలు వేరు. మద్దాలి గిరి మా పార్టీలోకి ఎలా వచ్చారో ఆ దేవుడికే తెలుసు. కానీ కార్పొరేటర్లను కొనేశాం అని కేంద్ర మంత్రి పెమ్మసాని ఒప్పేసుకున్నారు. గుంటూరులో కూటమి నాయకుల రాజకీయాలు.. కక్కిన కూటికి ఆశపడుతున్నట్లుగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్లతో టీడీపీ నాయకులు క్యాంపు రాజకీయాలు నడుపుతున్నారని.. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైసీపీ కార్పొరేటర్లు అంతరాత్మ ప్రబోధనతో ఓటు వేయాలని సూచించారు. జగన్ పెట్టిన భిక్షతోనే కార్పొరేటర్ అయ్యామనే విషయాన్ని.. కూటమికి వెళ్లిపోయిన వైసీపీ కార్పొరేటర్లు గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు సూచించారు.

## బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హోదాను కల్పించింది. గత దశాబ్దకాలంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. 2024లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో రాష్ట్రకూటమి కీలకంగా మారింది. గత ఏడు నెలలుగా కేంద్రం రాష్ట్రానికి ఆపన్నహస్తం అందిస్తూ వస్తుంది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ. 11,440 కోట్లను కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద ప్రకటించింది.

## నిధులు ఇవ్వనివారే పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటు : శాప్ చైర్మన్ రవి నాయుడు

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): గతంలో వైసీపీ నేతలు ఫీజు రీయింబర్స్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకుండా, ఇప్పుడు పోరుబాట పోస్టర్లు విడుదల చేయడం సిగ్గుచేటని శాప్ ఛైర్మన్ రవి నాయుడు విమర్శించారు. శనివారం కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలోని డీఎస్‌ఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొట్టారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఈ అంశాన్ని రాజకీయంగా వినియోగించుకుని ప్రజల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ పథకం ద్వారా ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని జగన్ తన ప్రభుత్వంలో నీరు గార్చారని రవి నాయుడు అన్నారు. వారి వల్ల అనేక మంది విద్యార్థులు డబ్బులు కట్టలేదని, వారికి సంబంధించిన రెండు లక్షల సర్టిఫికెట్లు ఇంకా కాలేజీల్లోనే ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ అవుతుందని, విద్యార్థులు వైసీపీ నేతల డైవర్షన్ పాలిటిక్స్ నమ్మొద్దని సూచించారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ. 119 కోట్ల స్కాం జరిగిందని పేర్కొన్న రవి నాయుడు, దీనిపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని కోరారు. "మాజీ మంత్రి రోజా, మాజీ షాప్ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, చివరికి జగన్ పై కూడా చర్యలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎన్నారైలు ఏపీ క్రీడాకారులను దత్తత తీసుకోవాలని రవి నాయుడు అభ్యర్థించారు. మీకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక గౌరవం ఇస్తుందని ఆయన అన్నారు. ఈ క్రమంలో క్రీడాకారుల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో చేస్తున్న పథకాలను వివరించారు. కర్నూలులో రెండు క్రీడా సముదాయాలు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. "క్రీడాకారులకు ఒక్కో జిల్లాకు ఒక్కోరకం డ్రెస్ కోడ్‌లతో దుస్తులు, ఖర్చులకు ప్రభుత్వం డబ్బులు ఇస్తోంది. మంత్రి నారా లోకేష్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని రవి నాయుడు అన్నారు.

## మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం

రూ. 1.70 కోట్లు విలువైన నగలను కాజేసిన వైనం
దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

అమరావతి,ఫిబ్రవరి1(సాక్ష్యం): మచిలీపట్నంలోని కర్ణాటక బ్యాంకులో భారీ మోసం జరిగినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ బ్యాంకులో శుక్రవారం గోల్డ్ స్థానంలో రోల్డ్ గోల్డ్ నగలు పెట్టి, రూ. 1.70 కోట్లు విలువైన నగలను కాజేశారు. ఈ మోసం ఘటనలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు, ఇంకొంత మంది సిబ్బంది పాలుపంచుకుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్యాంకులో భద్రపరిచిన నగలు రోల్డ్ గోల్డ్‌గా ఎలా మారాయి, వాటిని ఎలా కొట్టేశారనే దానిపై ఆరా తీయనున్నారు. ఆ క్రమంలో బ్యాంకులో పనిచేసిన ఉద్యోగులందరినీ కోర్టు ముందు తీసుకెళ్ళే ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం. అయితే దాదాపు రూ. 1.70 కోట్లు విలువైన గోల్డ్ బ్యాంకులో భద్రపరిచినట్లు తెలుస్తోంది. ఈ నగలు పదిరోజుల క్రితం రోల్డ్ గోల్డ్ నగలతో మార్చినట్లు తెలుస్తోంది. మచిలీపట్నం బ్యాంకులోని శ్రీవిద్యాధర్ అనే ఖాతాదారుడు తన నగల జమబాక్స్‌ని తెరిచినపుడు వాటి స్థానంలో పెద్ద వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఆ క్రమంలో అసలు నగల స్థానంలో ఉండాల్సిన పసిడి బంగారు నగలు రోల్డ్ గోల్డ్ నగలుగా మారిపోయాయి. దీంతో బ్యాంకు సిబ్బందితోపాటు ముఖ్యంగా అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావుపై అనుమానాలు ఎక్కువగా ఉన్నాయనిపిస్తోంది. ఈ తరహా మోసాలు గత కొన్ని రోజుల నుంచి మచిలీపట్నంలోని కొన్ని ఇతర బ్యాంకుల్లో కూడా సంభవించాయని స్థానికులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, అవి ఇంకా దొరకలేదని బాధితులు వాపోతున్నారు. మోసానికి గురైన ఖాతాదారులు, తమ నగలను తిరిగి పొందలేకపోవడంతో వారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై పోలీసు శాఖ పూర్తి స్థాయిలో దర్యాప్తు ప్రారంభించింది. ఇప్పటికే బ్యాంకులోని సిబ్బందిని ప్రశ్నించామని చెబుతున్నారు. నగలు ఎలా మార్చడం జరిగిందో, అసిస్టెంట్ మేనేజర్ సోమశేఖరరావు ఇందులో పాత్ర ఉందో తెలుసుకోవాలన్న దిశలో దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారిని త్వరలో అరెస్టు చేసి కట్టుదిట్టంగా శిక్ష విధించేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

# సబ్‌స్టిట్యూషన్‌పై చెలరేగుతున్న దుమారం

## తప్పుబడుతున్న బట్లర్, మాజీ క్రికెటర్లు



టీమిండియా యువ పేసర్ హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేయడం తీవ్ర వివాదాస్పదమైంది. అతను బరిలోకి దిగడాన్ని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌తో సహా మాజీ



క్రికెటర్లు తప్పుబడుతున్నారు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా పుణె వేదికగా శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో సమష్టిగా రాణించిన టీమిండియా 15 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 3–1తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా టీ20ల్లోకి అరంగేట్రం చేసి మ్యాచ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ కనబర్చాడు. మూడు కీలక వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శివమ్ దూబే కంకషన్ గాయానికి గురవ్వడంతో అతని స్థానంలో బరిలోకి దిగాడు. భారత బ్యాటింగ్ సందర్భంగా ఆఖరి ఓవర్‌లో జేమీ ఓవర్టన్ వేసిన బౌన్సర్ శివమ్ దూబే హెల్మెట్‌కు బలంగా తాకింది. రూల్స్ ప్రకారం ఫిజియోలు వచ్చి అతన్ని పరీక్షించారు. బాగానే ఉందని చెప్పిన శివమ్ దూబే బ్యాటింగ్ కూడా కొనసాగించాడు. కానీ ఏమైందో ఏమో తెలియదు కానీ అతను ఫీల్డింగ్ చేయలేదు. రెండు ఓవర్ల తర్వాత అతని స్థానంలో హర్షిత్ రాణా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా బరిలోకి దిగాడు. 3 వికెట్లు తీయడంతో పాటు జోస్ బట్లర్ క్యాచ్ అందుకున్నాడు. అయితే ఇది రూల్స్‌కు విరుద్ధమని, అన్యాయమని జోస్ బట్లర్ అసహనం వ్యక్తం చేశాడు. హర్షిత్ రాణా శివమ్ దూబేకు సరిపోలే ఆటగాడు ఏ మాత్రం కాదని మండిపడ్డాడు. ఈ నిర్ణయం తమ విజయాన్ని ప్రభావితం చేసిందన్నాడు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూషన్ రూల్ తీవ్ర చర్చనీయాంశమైంది. అసలు ఈ రూల్ ఏంటో తెలుసుకుందాం. క్రికెట్‌లో ప్రమాదాలు తగ్గించడానికి, ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం వంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ ఈ కంకషన్ రూల్ తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలనే నియమం పెట్టింది. అంతేకాకుండా కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. ఐసీసీ నియమం 1.2.7.3 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా సరిపోలే ఆటగాడిని బరిలోకి దించవచ్చు. అయితే ఈ అభ్యర్థనను మ్యాచ్ రిఫరీ ఆమోదించాలి. ఈ నిర్ణయం కారణంగా కంకషన్ రిప్లేస్‌మెంట్ చేసే జట్టుకు ఎక్కువ ప్రయోజనం చేకూరకూడదు. అంటే బ్యాటర్ స్థానంలో బ్యాటర్, బౌలర్ స్థానంలో బౌలరే, ఆల్‌రౌండర్ స్థానంలో ఆల్‌రౌండనే ఆడించాలి. అయితే ఐసీసీ రూల్ 1.2.7.7 ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయాన్ని అప్పీల్ చేసే అవకాశం ప్రత్యర్థి జట్టుకు ఉ ఒడదు. ఈ క్రమంలోనే మ్యాచ్ రిఫరీ జవగళ్ శ్రీనాథ్.. శివమ్ దూబే స్థానంలో హర్షిత్ రాణా ఆల్‌రౌండర్‌గా పరిగణించి కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌కు అనుమతించాడు. అయితే ఈ ఇద్దరూ సరిపోలే ఆటగాళ్లు కాదని ఈ ప్రపంచానికి మొత్తం తెలుసని, ఇది అన్యాయమని మాజీ క్రికెటర్లు తప్పుబడుతున్నారు. టీమిండియా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌ను వాడుకోవడం ఇదే తొలిసారి కాదు. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో జడేజా స్థానంలో చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు

### పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ

టీమ్ఇండియాపై వీలు చిక్కినప్పుడల్లా సెటైర్లు వేస్తుంటారు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీ. సందర్భం ఏదైనా సరే ఆయన దాన్ని భారత్‌తో ముడిపెట్టి మాట్లాడుతుంటారు. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి రెడీ అవుతాయన్న ప్రశ్నకు సమాధానం ఇచ్చిన ఆయన, ఆ సమయంలోనూ భారత్‌పై తనకున్న ఆక్రోశాన్ని బయపెట్టారు. "బయట నుంచి కామెంట్లు చేసే కొందరు తమ లిమిట్స్‌ను దాటుతున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా పూర్తి కాలేదని, పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందంటూ బోర్డర్‌కు అవతలి నుంచి కూడా చాలా వ్యాఖ్యలు వినిపించాయి.



అయితే, పీసీబీ అధ్యక్షుడిగా నేను మీకు హామీ ఇస్తున్నాను. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా మేము గ్రాండ్‌గానే నిర్వహిస్తాం. మేం చేసే ఈ ఏర్పాట్ల గురించి ఎన్ని కామెంట్లు వచ్చినా సరే అస్సలు వెనకడుగు వేయం. రాత్రింబవళ్లు పీసీబీ అధికారులు దీని కోసం ఎంతగానో కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు మేము సంసిద్ధమవుతున్నాం. వారి సేఫ్టీకి మేము బాధ్యత వహిస్తాం. టోర్నీ నిర్వహణకు మా నుంచి ఎటువంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని నక్వీ వెల్లడించారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 16న లాహోర్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నట్లు నక్వీ తెలిపారు. గత సంప్రదాయాలకు భిన్నంగా ఈసారి కెప్టెన్లతో ఫొటోషూట్‌లు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు ఉ ండవని, కొన్ని జట్ల ట్రావెలింగ్ షెడ్యూల్ కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఓపెనింగ్ సెరిమనీకి సభ్య దేశాల క్రీడా మంత్రులతో పాటు కొందరు అధికారులకు ఆహ్వానం పంపిస్తామని అన్నారు. ఆతిథ్యదేశంగా అది తమ బాధ్యత అని పేర్కొన్నారు. భారత్ ప్రతినిధులను ఈ వేడుకకు పిలవనున్నట్లు తెలిపారు.

## అరుణ్ జైట్లీ స్టేడియంలో బయటపడ్డ భద్రతా వైఫల్యం

### కోహ్లీ కోసం మైదానంలోకి దూసుకొచ్చిన ఫ్యాన్స్ నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు

టీమ్ఇండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటం వల్ల దిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు పోటెత్తారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ, అతడిని చూసేందుకూ ఫ్యాన్స్ మైదానానికి భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో దిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత చర్యలు చేపట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపించింది. సెక్యూరిటీని దాటుకొని మ్యాచ్ మధ్యలో ముగ్గురు అభిమానులు విరాట్‌వైపు మైదానంలోకి దూసుకొచ్చారు. శనివారం విరాట్ కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. కోహ్లీ పాదాలను తాకేందుకు యత్నించారు. తొలి రోజు ఆటలోనూ ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ భద్రత విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



రెండు సార్లు స్టార్ ప్లేయర్ విషయంలో భద్రతా వైఫల్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు? రైల్వేస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో దిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ తొలి ఇన్నింగ్స్‌లో (6) సింగిల్ డిజిట్‌కే ఔటయ్యాడు. సంగ్వాన్ బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ బంతిని ఆడటంలో విఫలమైన కోహ్లీ వికెట్ సమర్పించుకున్నాడు. దీంతో దేశవాళీ క్రికెట్ బరిలోకి దిగి విఫలమైన స్టార్ బ్యాటర్ల తాజా జాబితాలో కోహ్లీ కూడా చేరిపోయాడు. ఇంతకుముందు రౌండ్ మ్యాచ్‌లో రిషభ్ పంత్, రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కూడా రాణించలేకపోయారు.

# గంభీర్ స్ట్రాటజీని తప్పుపట్టిన పీటర్సన్

## ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని సూచన



టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ అమలు చేస్తున్న ఒక స్ట్రాటజీని ఇంగ్లాండ్ మాజీ స్టార్ కెవిన్ పీటర్సన్ తప్పుపట్టాడు. అలా చేయడం సరికాదని విమర్శించాడు. ముఖ్యంగా మూడో టీ20లో టీమిండియా ఓటమికి పరోక్షంగా ఆ స్ట్రాటజీ కారణమైందని తెలిపాడు. ఆ స్ట్రాటజీ ఏంటో కాదు.. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్.. మూడో టీ20లో ఈ పద్ధతితోనే ఇండియా భంగపాటుకు గురైందని ఇప్పటికే పలువురు మాజీలు విమర్శించాడు. తాజాగా పీటర్సన్ కూడా అందులో చేరాడు. ఓపెనర్లుగా వస్తున్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ లు ఒకరు కుడిచేతి వాటం కాగా, మరొకరు ఎడమ చేతివాటం కలిగిన బ్యాటర్లు. అయితే వీరిలో ఎవరు ఔటైతే వారి ప్లేసులో అదే చేతి వాటం కలిగిన బ్యాటర్లు బరిలోకి దిగాలన్నది ఈ రూల్. ఈ కారణంగానే నెం.3లో ఎవరు ఆడాలన్న అంశంపై పీటముడి పడుతోంది. రెండో టీ20లో అజేయ ఫిఫ్టీతో జట్టును గెలిపించిన తెలుగు కుర్రాడు తిలక్ వర్మను మూడో టీ20లో అదే స్థానంలో బ్యాటింగ్ కు పంపలేదు. అతనికి బదులుగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ ను పంపించారు. అయితే అతను త్వరగానే వెనుదిరిగాడు. అలా, ఒక్కో బ్యాటర్ అవుతున్న కొద్దీ, అదే చేతివాటం గల బ్యాటర్లు క్రీజులోకి రావడాన్ని తప్పుపట్టాడు. ఈక్రమంలో స్పెషలిస్టు బ్యాటర్ అయిన ధ్రువ్ జురెల్ నెం.8లో బ్యాటింగ్ కు దిగాల్సి వచ్చింది. అతని కంటే ముందు బ్యాటింగ్ కు దిగిన ఆల్ రౌండర్లు వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్ బంతులు వేస్ట్ చేశారు. దీంతో భారత్ ఓటమిపాలైంది. నిజానికి ధ్రువ్ కాస్త ముందు దిగితే ఫలితం వేరేలా ఉండేదని అభిమానులు చర్చించుకుంటున్నారు. ధ్రువ్ లాంటి స్పెషలిస్టు బ్యాటర్ ను నెం.8లో ఆడించడం ఏంటో తనకు అర్థం కాలేదని, ఇలా లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం బ్యాటింగ్ ఆర్డర్ ను దెబ్బతీసుకునడం సరికాదని పీటర్సన్ పేర్కొన్నాడు. ఇక తరచూ జట్టులో బ్యాటింగ్ స్థానాలను మార్చకూడదని, ఆటగాళ్లకు స్థిరమైన బ్యాటింగ్ పొజిషన్ ఇవ్వాలని పీటర్సన్ సూచించాడు. లెఫ్ట్ అండ్ రైట్ కాంబినేషన్ కోసం జట్టు బ్యాటింగ్ ఆర్డర్ ను అస్థిరపరచడం కరెక్టు కాదని, నాణ్యమైన బ్యాటర్లకు ఎక్కువ బంతులు ఆడే అవకాశం కల్పించాలని సూచించాడు. ఇక శుక్రవారం జరిగిన నాలుగో టీ20లో భారత టీమ్ మేనేజ్మెంట్ ఇలాంటి ప్రయోగాలకు పోలేదు. అవసరానికి తగిన విధంగా వ్యవహరించి మంచి ఫలితాన్ని రాబట్టింది. ఈ టీ20లో ఇంగ్లాండ్ పై 15 పరుగులతో నెగ్గిన ఇండియా, 3–1తో సిరీస్ ను కైవసం చేసుకుంది. ఇరుజట్ల మధ్య అప్రధాన్యమైన ఐదో టీ20 ముంబైలో జరుగుతుంది. ఆ తర్వాత ఇరుజట్ల మధ్య ఈనెల 6 నుంచి మూడు వన్డేల సిరీస్ ప్రారంభమవుతుంది.

# తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు, హ్యాట్రిక్

## అండర్–19 టీ20 ప్రపంచకప్‌లో చరిత్ర సృష్టించిన వైష్ణవి శర్మ



2025 మహిళల అండర్–19 టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరినప్పటి నుండి, లెఫ్ట్–ఆర్మ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ అసాధారణ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్లను కుదిపేసిన ఆమె, భవిష్యత్తులో భారత మహిళా క్రికెట్‌కు కీలక ఆటగాళ్లలో ఒకరిగా నిలిచే అవకాశముంది. వైష్ణవి శర్మ తన అండర్–19 టీ20 ప్రపంచకప్‌లో అరంగేట్రం చేసిన రోజే చరిత్ర సృష్టించింది. మలేషియాపై తన తొలి మ్యాచ్‌లోనే 5 వికెట్లు తీసి, హ్యాట్రిక్ సాధించిన తొలి భారతీయ స్పిన్నర్‌గా నిలిచింది. ఆమె బౌలింగ్‌కు ప్రత్యర్థి జట్టు నిలవలేకపోయింది. భారత కెప్టెన్ నికి ప్రసాద్ తన ఆటను ప్రశంసిస్తూ, "ఆమె దేశం కోసం తొలి మ్యాచ్‌లోనే అద్భుతంగా రాణించింది," అని తెలిపారు. వైష్ణవి ప్రతిభ కొత్తేమీ కాదు. 2022లో జరిగిన మహిళల అండర్–19 టీ20 ట్రోఫీ ఫైనల్‌లో ఆమె తన బౌలింగ్‌తో ప్రత్యర్థి జట్టు కర్ణాటకను ఓడించేందుకు కీలక పాత్ర పోషించింది. నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో ఆమె 2 వికెట్లు తీసి, 50% డాట్ బాల్స్ వేయడం ద్వారా తన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. 2022 అండర్–19 టోర్నమెంట్‌లో ఆమె 23 వికెట్లు తీసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. తన అద్భుత ప్రదర్శనకు గాను, %దీజజ×% ఆమెను 'జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ %–% ఉత్తమ మహిళా క్రికెటర్ (జూనియర్ డొమెస్టిక్)' అవార్డుతో సత్కరించింది. 2023లో, అండర్–19 టీ20 ట్రోఫీలో కర్ణాటకతో జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో వైష్ణవి తన బౌలింగ్ నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఆమె 4 ఓవర్లలో మెయిడిన్ బౌలింగ్ చేస్తూ కర్ణాటక కెప్టెన్ నికి ప్రసాద్ వికెట్‌ను కూల్చింది. మిజోరామ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ, 22 డాట్ బాల్స్ వేయడంతో పాటు, కేవలం 2 పరుగులకే 2 వికెట్లు తీసింది. 2025 అండర్–19 టీ20 ప్రపంచకప్‌లోనూ వైష్ణవి అదే విధంగా కొనసాగింది. ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో ఆమె 15 వికెట్లు తీసి, అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్‌గా నిలిచింది. మలేషియాపై 5 వికెట్లు తీసిన తర్వాత, సూపర్ సిక్స్‌ల్లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో 3–15తో రాణించింది, ఇంగ్లండ్‌తో సెమీ ఫైనల్‌లో తన అద్భుత బౌలింగ్‌తో 3 వికెట్లు తీయడంతో, భారత్ తేలికగా విజయం సాధించింది. సెమీఫైనల్‌లో ఆమె షార్లెట్ స్టబ్స్, ప్రిషా థానవాలా, షార్లెట్ లాంబెర్ట్‌లను వరుసగా ఔట్ చేస్తూ ఇంగ్లండ్‌ను కష్టాల్లో పడేసింది. ఒక్క ఆరు బంతుల వ్యవధిలోనే ఇంగ్లండ్ జట్టు 89/5 నుంచి 92/8కి పడిపోయింది. గ్వాలియర్‌కు చెందిన వైష్ణవి చిన్నతనం నుండి క్రికెట్‌పై ఆసక్తి చూపించింది. ఐదు సంవత్సరాల వయసులోనే తాన్సెన్ క్రికెట్ అకాడమీలో శిక్షణ ప్రారంభించింది. తన స్పిన్ బౌలింగ్‌లో వేగాన్ని, నియంత్రణను రవీంద్ర జడేజాను ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చేసుకుంది. ఇప్పుడు, భారత జట్టు 2025 అండర్–19 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. టైటిల్‌ను కైవసం చేసుకునే క్రమంలో వైష్ణవి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. వైష్ణవి శర్మ తన అసాధారణ ప్రతిభతో భారత మహిళల క్రికెట్‌లో కొత్త శకం ఆరంభించనుంది. ప్రపంచకప్‌లో తన అద్భుత ప్రదర్శనతో పాటు, గతంలోనూ దేశవాళీ క్రికెట్‌లో రాణించిన విధానం చూస్తే, భవిష్యత్తులో ఆమె భారత ప్రధాన స్పిన్నర్‌గా మారే అవకాశముంది. ఈ యువ స్పిన్నర్ భారత క్రికెట్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్లనుందని అనడంలో సందేహమే లేదు.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో అత్యధిక వికెట్లు

## ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర



**ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లయన్ చరిత్ర సృష్టించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలోనే అత్యధిక వికెట్ల తీసిన బౌలర్‌గా నిలిచాడు. శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో 7 వికెట్లు తీయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలోనే ప్యాట్ కమిన్స్, రవిచంద్రన్ అశ్విన్‌లను అధిగమించాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్.. డబ్ల్యూటీసీ చరిత్రలోనే 200 వికెట్ల మైలురాయి అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. తాజాగా లయన్ 49 మ్యాచ్‌ల్లో 203 వికెట్లు తీసి అతన్ని అధిగమించాడు.**

ప్యాట్ కమిన్స్ 47 మ్యాచ్‌ల్లో 200 వికెట్లతో తర్వాతి స్థానంలో ఉండగా.. అశ్విన్ 195 వికెట్లతో మూడో స్థానంలో నిలిచాడు. మిచెల్ స్టార్క్(168), జస్‌ప్రీత్ బుమ్రా(156) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా శ్రీలంక గడ్డపై అత్యధిక వికెట్లు తీసిన విదేశీ బౌలర్‌గా కూడా నాథన్ లయన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను అశ్విన్‌ను అధిగమించాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో ప్రభత్ జయసూర్యను ఔట్ చేసి ఈ ఫీట్ సాధించాడు. శ్రీలంక గడ్డపై నాథన్ లయన్ ఇప్పటి వరకు 39 వికెట్లు తీయగా.. అశ్విన్(38), సయీద్ అజ్మల్(38), షేన్ వార్న్(37), యాసిర్ షా(33) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 242 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 654/6 భారీ స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. ఉస్మాన్ ఖవాజా(232) డబుల్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(141), జోష్ ఇంగ్లీస్(102) సెంచరీలతో చెలరేగారు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో165 పరుగులకే కుప్పకూలింది. మాథ్యూ(5/63) ఐదు వికెట్లు తీయగా.. నాథన్ లయన్(3/57) మూడు వికెట్లు పడగొట్టాడు. దాంతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 247 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

# రష్మిక డెడికేషన్‌కు హాట్సాఫ్

## విక్కీకౌశల్

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్దతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.





## హీరో అజిత్ కుమార్ లేటెస్ట్ యాక్షన్ మూవీ

# ‘పట్టుదల’ సెన్సార్ పూర్తి..

### ఫిబ్రవరి 6న వరల్డ్ వైడ్‌గా మూవీ గ్రాండ్ రిలీజ్



అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందిన ప్రతిష్టాత్మక చిత్రం ‘విడాముయర్చి’. ‘పట్టుదల’ అనే టైటిల్‌తో తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. ఇప్పటికే ‘పట్టుదల’ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్, టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ సినిమాకు సెన్సార్ నుంచి యూ/ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇక ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 6న గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్లు రెడీగా ఉన్నారు. ఇప్పటికే ఈ మూవీ మేకింగ్, టెక్నికల్ స్టాండర్డ్స్ గురించి ఫిల్మ్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ సినిమాను తెలుగులో ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్, సీడెడ్‌లో శ్రీలక్ష్మీ మూవీస్ రిలీజ్ చేస్తున్నారు. ఓంప్రకాష్ విజువల్స్, యంగ్ మ్యూజిక్ సెన్సేషన్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం ఈ చిత్రానికి హైలెట్ కానుంది. ఈ చిత్రానికి ఎన్.బి.శ్రీకాంత్ ఎడిటర్‌గా, మిలాన్ ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. ఇంకా ఈ చిత్రానికి సుందర్ స్టంట్స్‌ను కంపోజ్ చేయగా, అను వర్ధన్ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేశారు. సుబ్రమణియన్ నారాయణన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, జె.గిరినాథన్, కె.జయశీలన్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా వర్క్ చేశారు. ఇంకా జి.ఆనంద్ కుమార్ (స్టిల్స్), గోపీ ప్రసన్న (పబ్లిసిటీ డిజైనర్), హరిహరసుతన్(వి.ఎఫ్.ఎక్స్), సురేష్ చంద్ర (పి.ఆర్.ఒ–తమిల్), నాయుడు సురేంద్ర కుమార్ – ఫణి కందుకూరి (పి.ఆర్.ఒ – తెలుగు) సినిమాలో భాగమయ్యారు. అజిత్ కుమార్ ‘పట్టుదల’ (విడాముయర్చి) సినిమా శాటిలైట్ హక్కులను సన్ టీవీ సొంతం చేసుకోగా, ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. సోనీ మ్యూజిక్ ద్వారా ఆడియో విడుదలవుతుంది.



# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన ‘తండేల్’ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ “సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు” అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం ‘తండేల్’. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.




# తండేల్ ప్రీ రిలీజ్ వేడుక వాయిదా

నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్. మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా శనివారం ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వేడుక రేపటికి వాయిదా వేస్తున్నట్లు చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ”ది ఐకానిక్ తండేల్ జాతరను రేపటికి వాయిదా వేస్తున్నాం. ఈవెంట్ భారీ స్థాయిలో ఉంటుంది. ఈ సాలి యాట గురితప్పేదే లేదేస్” అంటూ పోస్ట్ పెట్టింది. ఇక ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్న విషయం తెలిసిందే.

# హీరో ఈశ్వర్ ‘సూర్యాపేట్ జంక్షన్’ ట్రైలర్ లాంచ్ వేడుక



**‘కొత్తగా మా ప్రయాణం’ చిత్రంలో హీరోగా నటించిన ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా నటించిన మూవీ ‘సూర్యాపేట్ జంక్షన్’. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు, నిర్మించిన ఈ చిత్రానికి రాజేష్ నాదెండ్ల దర్శకత్వం వహించాడు. ఈశ్వర్, నైనా సర్వర్, అభిమన్యు సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది.**

ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ... “ఈ సినిమాకు కథ నేనే రాశాను. సూర్యాపేట పరిసరాల్లో జరిగే కథ. గవర్నమెంట్ నుంచి ఉచితాలు తీసుకోవడం వల్ల ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు ఎలాంటి సమస్యల్లో ఇరుక్కుంటున్నారో తెలిపే సబ్జెక్టు ఇది. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, హిట్టు చేస్తారని ఎన్నో సార్లు రుజువైంది. అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా సహజంగానే ఉంటాయి. 4 పాటలు ఉన్నాయి. కథను డైరెక్టర్ రాజేశ్ గారు చాలా బాగా తెరకేక్కించారు. మీరందరూ అదరిస్తారని ఆశిస్తున్నాను.” అని అన్నారు.

హీరోయిన్ నైనా మాట్లాడుతూ.. “ఈ సినిమాలో నేను జ్యోతి పాత్రలో నటించాను. యూత్‌కు బాగా నచ్చే సబ్జెక్టు ఇది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరు ‘సూర్యాపేట్ జంక్షన్’ మూవీని ఆదరించాలని కోరుకుంటున్నాను.” అని అన్నారు.

ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ... మా హీరో ఈశ్వర్ గారు నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్. మా హీరో కథకి పూర్తి న్యాయం చేశాడు. కన్నడ, మలయాళం చిత్రాలలో హీరోయిన్ గా నటించిన నైనా సర్వర్ కి ఇది తెలుగులో మొదటి సినిమా. అయినప్పటికీ చాలా చక్కగా నటించింది. గబ్బర్ సింగ్ ఫేమ్ అభిమన్యు సింగ్ విలన్ రోల్ ఈ సినిమాకు కీలకం. ఇంకా చమ్మక్ చంద్ర, భాషా, లక్ష్మణ్ సంజయ్ (బలగం ఫేమ్) హరీష్ చాలా మంది ఈ సినిమాలో చాలా చక్కగా నటించారు. రోషన్ సాలూరి, గౌర హరి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో ఉన్న మూడు పాటలు, ఒక ఐటమ్ సాంగ్ ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తాయి. నిర్మాతలు ఈ సినిమాను ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్ ను త్వరలో రిలీజ్ చేస్తాము’ అని అన్నారు.

# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది



సమంత ఏమన్నారంటే “రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి” అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756